Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 50

శనివారం
జూలై,29,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల- రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్ :** ఆగస్టు నెల 3 వ తేదీ నుంచి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల జులై 31న (సోమవారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావే శాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు.ఈ సందర్భంగా.. దాదాపు 40 నుంచి 50 అంశాల మీద రాష్ట్ర కేబినెట్ చర్చిం చనున్నది. ఇందులో భాగంగా..భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, ప్రభుత్వ చర్యల పై కేబినెట్ సమీక్షించనున్నది. రాష్ట్రం లో వ్యవసాయ సాగు పనులు కొనసాగు తున్న నేపథ్యంలో.. అకాల వర్షాల వల్ల వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితు లను అంచనా వేస్తూ అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కేబినెట్ చర్చించనున్నది.రాష్ట్రంలో ఉధృతంగా కురిసిన వర్షాల వల్ల వాగు లు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపో వడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నది. అందు కు యుద్ధప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై కేబినెట్ చర్చించనున్నది. అదే సందర్భంలో..ఆర్టీసీ సంస్థకు సంబం ధించిన అంశాలపై కేబినెట్ చర్చించ నున్నది. ఆర్టీసీ ఉద్యోగులకు జీతభత్యాల పెంపు తదితర అంశాలపై చర్చించి కేబినెట్ తగు నిర్ణయం తీసుకోనున్నది.



జంపన్న వాగు ఉధృతికి ఏడుగురు

## గల్లంతు

**నాలుగు మృతదేహాలు వెలికితీసిన రెస్క్యూ టీమ్**
**మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలింపు**
**మోరంచలో మేటవేసిన బురద,ఇసుక**

**ములుగు, :** తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగలు, వంకలు పొంగిపోర్లు తున్నాయి. నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ములుగు జిల్లాలో జంపన్నవాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో కొండాయి, మల్యాల గ్రామాలను వాగు ముంచెత్తింది. ఈ వాగులో ఏడుగురు గల్లంతు కాగా నాలుగు మృతదేహాలను బయటకు తీశారు. మరో ముగ్గురి కోసం హెలికాప్టర్ సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వరదలో కొట్టుకుపోయి గుర్తుతెలియని యాచకుడి మృతదేహం కరెంటు తీగలకు వేలాడుతుంది.
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామాన్ని వరద చుట్టు ముట్టేసింది.
అంతా ఆదమరచి నిద్రపోతున్న వేళలో ఒక్కసారిగా ప్రవాహం గ్రామాన్ని కమ్మేసింది.



రాష్ట్రంలోని 1000 గ్రామాల్లో

## గంగదేవిపల్లి గ్రీన్ మోడల్

**ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, :** దేశంలో మొట్టమొదటి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్‌హోమ్, గ్రీన్ ఎయిర్‌పోర్టు లాంటివి గర్వకారణమని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టరేట్లను గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లో నిర్మించామని ఆయన చెప్పారు. గ్రీన్‌బిల్డింగ్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ హైటెక్స్ లో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన గ్రీన్ ప్రాపర్టీ షోను ప్రారంభించి, మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మానసపుత్రిక హరితహారంతో తెలంగాణలో గ్రీన్ కవర్ 33 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు.ఇంకా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రభుత్వం తరపున అఎఎ-ఎఉఃఅకి పూర్తి సహకారం అందిస్తాం. రాష్ట్రంలో గ్రీన్ బిల్డింగ్ అనేక రికార్డులను కలిగి ఉంది. భారతదేశపు మొదటి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్ హోమ్, గ్రీన్ ఎయిర్‌పోర్ట్, గ్రీన్ రైల్వే స్టేషన్, గ్రీన్ ఫ్యాక్టరీ ఇలా ఇవన్నీ గ్రీన్ బిల్డింగ్ విజయాలు. ఈ గ్రీన్ బిల్డింగ్ వల్ల దేశంలో గ్రీన్ ఇండ్లు పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో 10.27 బిలియన్ చదరపు అడుగుల్లో నిర్మాణాలు పూర్తిచేసింది' అని చెప్పారు.కొత్త సచివాలయ భవనం, టీ-హబ్, టీ-వర్క్స్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, కొత్త కలెక్టరేట్ భవనాలు, ఆస్పత్రులు, హెల్త్‌కేర్ క్యాంపస్‌లు, ఇండస్ట్రియల్ పార్కులు, ఐటీ టవర్లలో గ్రీనరీ



తగ్గనున్న వానలు...

## ఆగమాగమైన 19 జిల్లాలు

**హైదరాబాద్, :** బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం అల్ప పీడనంగా మారి బలహీన పడుతుందని, వానలు కూడా తగ్గుముఖం పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ కె. నాగరత్న తెలిపారు.బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీన పడనుండటంతో వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ కె. నాగరత్న ప్రకటించారు. కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడితే తప్ప తెలంగాణలో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టినట్లేనని చెప్పారు.మరోవైపు తెలంగాణపై నైరుతి రుతుపవనాలు ఉద్ధృతంగా ఉన్నాయి. తాజాగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద వర్షాలుగా నమోదయ్యాయి. హనుమకొండ సహా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో కొన్ని చోట్ల అసాధారణమైన భారీ వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ తెలిపింది.ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, కుమురంభీమ్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షం కురిసినట్లు వివరించారు.



నిజామాబాద్‌ను ముంచెత్తిన భారీ

## వర్షాలు

**కందకుర్తి వద్ద ఉధృతంగా గోదావరి ప్రవాహం**
**శ్రీరాంసాగర్‌లో 32 గేట్లు ఎత్తి నీటి విడుదల**

**నిజామాబాద్:** రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గోదావరి ముఖద్వారమైన నిజా మాబాద్ జిల్లా కందకుర్తి వద్ద వరద ఉగ్రరూపంలో ప్రవహిస్తున్న ది. ఎగువ మహారాష్ట్ర నుంచి 3 లక్ష ల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతుండడంతో పాటు నిజాంసాగర్ గేట్లు ఎత్తడంతో మంజీరా నది ద్వా రా వరద భారీగా త్రివేణి సంగమం వద్ద పోటెత్తుతున్నది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని గోదావరి నది పై నిర్మించిన హై లెవల్ వంతెనకు తాకుతూ గోదారమ్మ ప్రవహిస్తున్నది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ఎగువన వర్షాలతో నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తింది. మహారాష్ట్ర నుంచి ఎస్‌ఆర్‌ఎస్పీకి భారీగా వరదనీరు వచ్చిచేరుతున్న ది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 3,08, 000 క్యూసెక్కుల ప్రవా హం వస్తు న్నది. దీంతో అధికారులు 32 గేట్ల ద్వారా 3 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తికోసం ఎస్కేప్ గేట్ ద్వారా 8 వేల క్యూసెక్కు ల నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, శ్రీరాంసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు. ప్రస్తు తం 1,088.70 అడుగుల వద్ద నీరు ఉన్నది. ప్రాజెక్టులో 90 టీఎం సీల నీటిని నిల్వచేయవచ్చు. అయితే ఇప్పుడు 78.661 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఇక కామారెడ్డి జిల్లా లోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు 45 వేల క్యూసెక్కుల వరద వస్తున్నది.



వరదబాధితులకు అండగా

## చర్యలు

**ఆహారం,నీరు సరఫరా చేపట్టిన మంత్రి**

**హనుమకొండ, :** వరద బాధితులకు అండగా ఉంటూ..వారికి ఆహారం,నీరు అందచేస్తు న్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎవరు కూడా ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నలభై ఏండ్లల్లో ఎన్నడూ లేని వర్షాలు ఈసారి పడ్డాయని, వరదలపై విపక్షాలు రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరదలతో చాల కాలనీలు జలమయం అయ్యాయని చెప్పారు. నీట మునిగిన కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వారికి ఆహారం, మంచినీటి బాటిళ్లు అందించామని తెలిపారు. హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని జవహర్‌కాలనీ, గుండ్ల సింగారం ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చాలా కష్టపడ్డారని, వారి శ్రమ వెలకట్టలేదని చెప్పారు.

అధ్వాన్నంగా మారిన

## పత్తిపల్లి రహదారి


**అయోమయంలో ఆయా గ్రామాల ప్రజలు**



**ములుగు , :** బంగాళాఖా తంలో అల్పపీడనం వలన ఏర్పడిన తూపాను కారణంగా గత నాలుగు ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు నుండి పత్తిపల్లి వైపు వెళ్ళు రహదారి భారీ గుంతలు ఏర్పడి రోడ్డు కనపడకుండా కొండ దారులను తలపిస్తు ఆ రహదారిపై ఆధారపడు అన్నంపల్లి, దేవగిరిపట్నం, చింతలపల్లి, పత్తిపల్లి, చిన్న గుంటూరుపల్లి ,పోట్లాపూర్, రామయ్య పల్లె తదితర గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకుల, వృత్తి వ్యాపార ,ఉద్యోగ, విద్యా తదితర అవసరాల రీత్యా నిత్యం జిల్లా కేంద్రంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఉంటారు.

ఆయా గ్రామాల నుండి పట్టణ కేంద్రానికి రావడానికి, తిరుగు ప్రయాణానికి రహదారి బాగుంటే సుమారు 15 నుండి 20 నిమిషాలలో వారి గమ్యస్థానాలు చేరుకుంటారు.

ప్రజానాడి






సిసి రోడ్డు లో కూడా తప్పని

## తిప్పలు

- కమిషన్ల కక్కుర్తి లో ఎంతో కొంత పనులు
- నాణ్యత లేదు....ప్రణాళిక గతే లేదు....!
- పంచాయతీ రాజ్ శాఖ పని తీరు

**యాదాద్రి భువనగిరి , :** మండలంలోని కక్కిరేణి గ్రామంలో 8వ వార్డులో రెండు సిసి రోడ్డు వేసినా తిప్పలు తప్పడం లేదు. కమిషన్ల కి కక్కుర్తి పడి నాసిరకం పనులు చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, ప్రణాళిక గతే లేనట్టు గా ఉన్నది పంచాయితీ రాజ్ శాఖ అధికారుల పని తీరు, గ్రామంలో నాసిరకంగా సిసి వేయడంతో మళ్ళీ గుంతలమయంగా మారీ చెరువును తలపిస్తున్న సిసి రోడ్డును సామాజిక కార్యకర్త ౮ వార్డు సభ్యులు వేముల సైదులు అక్కడి కాలనీ ప్రజలతో పరిశీలించారు. అనంతరం వేముల సైదులు మాట్లాడుతూ..

## అనంతరాం రొడ్డం దగ్గర బ్రిడ్జి పూర్తి స్థాయిలో ధ్వంసం
## వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలి
## ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల జులై 28 (ప్రజామంటలు)**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జగిత్యాల నుంచి ధర్మపురి వెళ్లే రహదారి మార్గంలో గల అన%శీ%తారా%శీ% దగ్గర గల బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం కావడం వలన వాహనాలు వెళ్లడానికి అవకాశం లేదు. కావున భారీ వాహనాలు జగిత్యాల నుండి జాబితాపూర్ గొల్లపల్లి మీదుగా రాజారం పల్లి, రాయపట్నం మీదుగా వెళ్ళవలసిందిగా, అదే విధంగా టూ వీలర్స్, ఫోర్ విల్లర్స్ వాహనాలు ఇస్రాజ్ పల్లి, గంగాపూర్ మీదుగా వెళ్లడానికి అవకాశం ఉంది. కావున వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని సురక్షితంగా వెళ్లాల్సిందిగా ఎస్పి భాస్కర్ సూచించారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుకై చివరి తేదీ: ఆగస్టు 5
## కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల జులై 28 (ప్రజామంటలు)**
పట్టణంలోని గృహం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పొందుటకు అర్హులైన ప్రజల నుండి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 05, 2023 వరకు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్, ఆదాయం, కులం సర్టిఫికెట్లతో పాటు జగిత్యాల నివాసి అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా పెద్దపులి వేషదారులతో తన ఆనందాన్ని పంచుకున్న జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్. ఆమె మాట్లాడుతూ మొహరం పండుగ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి చేసుకునే పండుగని, అందరూ సోదరభావంతో కలిసి పండుగను చేసుకోవాలన్నారు.

## ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకున్న జగిత్యాల జిల్లా ఎస్పి భాస్కర్



**ధర్మపురి జూలై 27 (ప్రజామంటలు)**
ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నకు ఈరోజు జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ, ఉపప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, జగిత్యాల డిఎస్పి వెంకటస్వామి, సిఐ రమణమూర్తి, ఎస్ఐ దత్తాత్రి, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ రాజగోపాల్, అర్చకులు సముద్రాల వంశి క్రిష్ణ పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం నుండి బీసీ అభ్యర్థిని నిలపాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి



**జగిత్యాల జులై 28 (ప్రజామంటలు)**
జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి మాట్లాడుతూ.... బీసీలపై ఇంత అభిమానం ఉంటే రాబోయే ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం నుండి బీసీకి స్థానం కల్పిస్తారా? అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. 5 శాతం వున్న రెడ్డి వారికి 10 శాతం రిజ్వేషన్లను ఇస్తున్నారని జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఉన్నత వర్గంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, వెలమ, ఆర్యవైశ్య, బ్రాహ్మణులు, మరియు ముస్లిం లలో కూడా పేద వారు ఉన్నారని మీకు తెలియదా? వారి కోసమే నరేంద్రమోదీ ప్రభుత్వం 10శాతం ఈ డబ్లుఎస్ రేసేర్వేషన్ కల్పించడం జరిగింది. తద్వారా ఎంతో మంది నిరుపేద విద్యా ఉపాధి ఉద్యోగాలలో లబ్ది పొందడం జరుగుతుంది. మీ కాంగ్రెస్ పాలన లో 75 సంత్సరకాలంగా ఒక్క బిసి ముఖ్యమంత్రి అయిన ఉన్నారా? 'బిసి' ల గురించి మాట్లాడం సంతోషం. బిసి లపై ప్రేమ ఉంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 13 నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలకు ఎన్ని ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తారు? సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ప్రకటించగలరా? బీసీ ల మీద మీకు ప్రేమ ఉంటే గత 40 సంవత్సరాల కాలంగా జగిత్యాల నుంచి ఏదో ఒక బాధ్యతలో ఉన్న మీరు రానున్న ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక బీసీ అభ్యర్థిని నిలబెట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. కేవలం బీసీ ఓట్లు దండుకోడానికే బీసీలపై కపట ప్రేమ చూపెడ్తున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ కన్వీనర్ మదన్ మోహన్, పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయాన్ని ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలి

**జగిత్యాల జులై 28 (ప్రజామంటలు)**
రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేని భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా ప్రజలు తీవ్ర ఇబ్బంది గురౌతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకి సహాయక వెంటనే చర్యలను చేపట్టాలని మరియు బాధితులకు తక్షణమే 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని బి.సి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... జిల్లాలో భారీ గా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారికీ సహాయ చర్యల్ని వెంటనే చేపట్టాలని, మరియు బాధితులకు తక్షణమే 10 వేల ఆర్థిక సాయాన్ని అందించాలని వరదల వల్ల చాల గ్రామాలు పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. కావున తెలంగాణ ప్రభుత్వము విపత్తు నివారణ బృందాలతో సర్వే చేపట్టి బాధితులను గుర్తించి వెంటనే ఆదుకోవాలని మరియు తెలంగాణా వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో ప్రత్తి ముంపుకు గురైందని దాదాపు 32 వేల ఎకరాల్లో కంది, 18 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 14 వేల ఎకరాల్లో వేరుశనగ, 8 వేల ఎకరాల్లో పెసర, 18 వేల ఎకరాల్లో కూరగాయ పంటలు ముంపుకు గురయ్యాయి. వరినాట్లు వేసిన పొలాలు లక్షల ఎకరాల్లో



వరద నీరు చేరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అలాగే దాదాపు 20 వేల ఎకరాల్లో వేసిన వరినారు కొట్టుకుపోయింది. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి, చల్ గల్ గ్రామాలలో తెగిపోయిన చెరువు కట్టలు, రోడ్లు పరిశీలించిన జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత





**జగిత్యాల జులై 28 (ప్రజామంటలు)**
గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి మరియు చల్ గల్ గ్రామాలలో చెరువు కట్టలు మరియు రోడ్లను పరిశీలించిన జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నష్టం జరిగిన రోడ్లు మరియు చెరువు కట్టల విలువ అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. తెగిపోయిన చెరువులు గండి పడ్డ కల్వర్టు లనువెంటనే మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసరం ఐతే తప్ప బయటకు రావద్దు అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని అన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో యువకులు, ప్రజాపతినిధులు మరియు అధికారులు బాధితులకు అండగా ఉండి సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తిరుపతి,ఎల్ల గంగనర్సు, రాజన్న ఉప సర్పంచ్ రాజ్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ అఫ్జల్ ఖాన్, పంచాయతీరాజ్ డిప్యూటి ఈఈ మిలింద్, ఎంపిడివో రాజేశ్వరి, ఎంఆర్ఓ నవీన్, ఎంపిఓ రవి బాబు, ఇతర అధికారులు, రైతులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాయిత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల



ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చెర్ పర్సన్ దావ వసంత, గ్రంథాలయ చేర్మన్ గొల్లపెళ్ళి చంద్ర శేఖర్ గౌడ్, మున్సిపల్ చేర్మన్ శ్రీనివాస్, వనమాల శ్రీనివాస్ తదితరులు

## ధర్మపురి నరసింహస్వామి దయతో తగ్గిన గోదావరి ఉధృతి
## గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొప్పుల



**ధర్మపురి జూలై 28 (ప్రజామంటలు)**
గోదావరి వరద ఉధృతిని పరిశీలించి ధర్మపురి మంగళి గడ్డ ప్రాంతంలో గంగమ్మతల్లి కి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజ



చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, జిల్లా ఎస్పీ భాస్కర్, ఏ ఎం సీ చైర్మన్ అయ్యోరి రాజేష్ తదితరులు ఉన్నారు.

## జనగామ పై ఎమ్మెల్యే, అధికార్ల నిర్లక్ష్యానికి నిరసనగా కాంగ్రెస్ అర్ధ నగ్న ప్రదర్శన



**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**
వర్షం తగ్గి 24 గంటలు గడిచిన జనగామ పట్టణంలోని హైదరాబాద్ నుండి హన్మకొండ ప్రధాన రహదారి కుర్మవాడ ఏరియాలో నీళ్లు భారీగా వస్తున్న ఎమ్మెల్యే గాని మున్సిపల్ అధికారులు దిద్దుబాటు చర్యలు గైకొకుండా చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. వరద వల్ల వ్యాపారస్థులు ప్రయాణికులు చుట్టు పక్కల ఉండే నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంత వరకు ఏమ్మెల్యే గాని మున్సిపల్ అధికారులు గాని స్పందించక పోవడం సిగ్గుచేటని, ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల అసమర్ధత వల్ల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి డ్రైనేజీలు కూడా సరిగ్గా కట్టలేదని నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ జాఫర్ షరీఫ్, ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, కొండ శ్రీను, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌద మహేష్, ఎండీ అజామ్, ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం అనంతరాం రొడ్డంపై పొంగుతున్న వరద, పూర్తిగా దెబ్బతిన్న రోడ్ జగిత్యాల-ధర్మపురి మధ్య నిలిచిన రాకపోకలు



ధర్మపురి పట్టణంలో శుక్రవారం మొహర్రం పండుగ సందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తా లో గల పీర్ల కు మొక్కులు తీర్చుకున్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



గొల్లపల్లి తాసిల్దార్ మధు కు ఆర్డిఓ గా ప్రమోషన్ వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపిన గొల్లపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుల బలభక్తుల కిషన్, చందోలి సర్పంచ్ అలిశెట్టి రవీందర్, చౌటపల్లి తిరుపతి, రాజేందర్, భూమయ్య, వీరస్వామి, గాజంగి సత్తన్న తదితరులు

## శ్రీ లలితామాత ఆలయంలో 108 మంగళహారతుల ఉత్సవము



**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు)**
జగిత్యాల జిల్లా కేంద్రం నుండి ధర్మపురి వెళ్లే మార్గంలోహైవే పక్కన , పోలాస పరిసరాల్లో ఈ మధ్యన 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత దేవాలయం ఎంతో అపురూపంగా నిర్మించబడింది. అధిక శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మాతలచే కుంకుమార్చన, 108 రకాల మంగళహారతులతో మహిళలు లలితా మాతకు హారతులు సమర్పించారు. అఖండ సౌభాగ్యానికి చిహ్నమైన 108 రకాల మంగళహారతులు, 108 శ్రీ చక్రాలకు పూజలు జరిపి సమర్పించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరం సత్సంగ్ సభ్యులచే భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చలం స్వరూప, సత్తయ్య, లక్ష్మీ గణపతి ఆలయ నిర్వాహకులు జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, పాంపట్టి రవీందర్, బొంతపల్లి వినోద్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, పాంపట్టి సులోచన, తౌటు శ్రీదేవి, కళ్యాణి, స్వర్ణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటపొలాలు



**మహదేవ్ పూర్ జులై 28 (ప్రజా మంటలు) :** భూపాలపల్లి జిల్లా లోగత వందల ఎకరాలు పత్తి పంట వర్షానికి మునిగి పోయింది,జయశంకర్ వారం రోజుల నుండి భారీగాకురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రాణాహిత నదులు ఉ ప్పొంగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల కొనసాగుతుండడంతో గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ముంచెత్తుతోంది మహాదేవపూర్. మండలంలోని పలు గ్రామాల్లోకి వరద వస్తుంది పలుగుల. కుంట్లం.పూస్కుపల్లి అన్నరం వందల ఎకరాల పత్తి పంట నీట మునిగింది పలిమెల మండలంలోని లెంకలగడ్డ పంకేన గ్రామంలో పత్తి పంట నీట మునిగింది

## వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకోవాలి: కొమ్మిరెడ్డి కరం చందు



**కోరుట్ల టౌన్ జులై 28(ప్రజా మంటలు )**
కోరుట్ల పట్టణ ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిరెడ్డి కరంచంద్ పాల్గొని మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తాళ్ళచెరువు గంగంపేట జవహర్ రోడ్ ముంపుకు గురైన ఇళ్లలోకి నీళ్లు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇందుకు కారణం ఎల్ టి ఎఫ్ ప్రాంతాలు కబ్జాలకు గురై అట్టిచోట్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఎల్టిఎఫ్ ప్రాంతాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి మరోచోట పునరవాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు గతంలో జిహెచ్ఎంసి పరిధిలో ప్రకటించిన విధంగా గత గురువారం ప్రమాదవశాత్తు మృతి చెందిన బుస్కరి విజేతకు కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ కటుకం చంద్రశేఖర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర హెూం మినిస్టర్‌ను కలిసిన రాష్ట్ర మాజీ సైనికుల సమైక్య



**జనగామ జూలై 28 (ప్రజామంటలు) :** ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి జరుగుతున్న విపత్తుకు తమ వంతుగా ఎటువంటి సేవలనైనా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర హెూం మినిస్టర్ మహమ్మద్ అలీ ని కలిసిన రాష్ట్ర మాజీ సైనికుల సమైక్య సైనికులు వివరించారు.శుక్రవారం హెూం మినిస్టర్ ను కలిసిన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ గత వారం రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలంమైన నేపథ్యంలో మాజీ సైనికులుగా ఎలాంటి సేవా కార్యక్రమాలైన చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు తాము ఎల్లప్పుడూ సిద్ధమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూం మినిస్టర్ మహమ్మద్ అలీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బిక్షపతి ముదిరాజ్ తో పాటు జనరల్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, చైర్మన్ భూపతి రెడ్డి, వైస్ చైర్మన్ ప్రదీప్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## బేటి బచావో... బేటి పడవో స్ఫూర్తిగా పేదింట్లో పుట్టిన ప్రతి ఆడ శిశువుకు 5 వేల రూ.లు ఫిక్స్డ్ డిపాజిట్

- జర్నలిస్టులకి 20 లక్షల ప్రమాద బీమా
- నిరుద్యోగులకు జాబ్ మేళా

**భీమదేవరపల్లి జూన్ 28 (ప్రజామంటలు):**



బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పలు సంచలన ప్రకటనలు చేశారు. ప్రదానమంత్రి నరేంద్ర వోడి నినాదం భేటీ బచావో.. భేటీ పడవో... స్ఫూర్తిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పుట్టిన ప్రతి పేదింటి శిశువుకి మహాలక్ష్మి కానుకగా రూ.లు 5000 ఫిక్స్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు జరిగే సమాచారాన్ని ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేస్తున్న ప్రెస్ కుటుంబ సభ్యులందరికీ తన సొంత ఖర్చులతో 20 లక్షల రూపాయల ప్రమాద బీమా చేపిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించిన విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కూలి పనులకు వెళ్తున్నారని వారికి తన వంతుగా ప్రాంత బిడ్డగా ఉద్యోగ అవకాశాల కోసం వచ్చే నెలలో జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

# సోయం బాబురావును పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**
తెలంగాణ రాష్ట్రంలోని ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హెూంమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించిన సోయం బాబురావును పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని జిల్లాలోని అన్ని గిరిజన సంఘాలు డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ చర్య తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి గిరిజనులను అవమానించడమేనని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1950కి ముందే లంబాడి గిరిజనులు రిజర్వేషన్ పొందిన రాష్ట్రంలోని లంబాడి గిరిజనులు 1976 రిజర్వేషన్ పొందకపోవడం వల్ల సుమారుగా 25 సంవత్సరాలు రిజర్వేషన్ ఫలితాలను పొందలేకపోయారని నాయకులు పేర్కొన్నారు. రిజర్వేషన్ పొంది కేవలం 45 సంవత్సరాలు గడిచిన గిరిజనులలో కిందిస్థాయి వరకు రిజర్వేషన్ ఫలితాలను పొందలేకపోవడం ఇప్పటికీ నల్లగొండలోని దేవరకొండ లాంటి ప్రాంతాలలో లంబాడి గిరిజనులు చిన్నపిల్లల్ని అమ్ముకోవడం లాంటి సంఘటనలు జరుగుతుండడం జాతికి చాలా సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. సోయం బాబురావు ఎలక్షన్ రాగానే ఇలాంటి జిమ్మిక్కులు చేస్తూ ఎలక్షన్లో లబ్ధి పొందాలని, స్వార్థంతో రెండు కులాల మధ్య ఇలాంటి ఘర్షణ వాతావరణాన్ని సోయం బాబురావుకు పరిపాటిగా మారిందని, ఇలాంటి వ్యక్తిని రాష్ట్ర బిజెపి పార్టీ తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, అలాగే ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్, రెండో వార్డ్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్య వాసునయ, ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ హరిలాల్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్ నాయక్, జీవీఎస్ జిల్లా అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు లకావత్ లాల్మ నాయక్, ధరావత్ నాగేందర్ నాయక్, లచ్చిరాం నాయక్, సీతారాం నాయక్, నరసింహనాయుడు, బానోత్ వెంకన్న, గోర్సింగ్, బద్రు నాయక్, నాగేందర్, మాజీ ఎంపీటీసీ కాలు రామ్ నాయక్, ధరావత్ మాకి నాయక్, భానోత్ రవీందర్ నాయక్, నల్ల బ్యాడితో నిరసన వ్యక్తం చేశారు.

# ముందుచూపు లేక జనగామ నుండి చౌడారం మరిగడి వెళ్లే రోడ్డు శిథిలావస్థ

## - పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ జూలై 27 (ప్రజామంటలు)**
ముందుచూపు లేక జనగామ నుండి చౌడారం మరిగడి వెళ్లే రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ మండలంలోని పలు వరద గురౌన ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయజన మాట్లాడుతూ.... గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పై నుంచి వచ్చే వరద నీటి వల్ల ఇక్కడి రోడ్డు తెగిపోయి ప్రజలకు రాకపోకలకు అసౌకర్యంగా మారిందని, ఇక్కడ హై లెవెల్ బ్రిడ్జ కట్టాల్సి ఉండేది ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల జనగామ నుండి చౌడారం మరిగడి ఇతర తండాలకు వెళ్లే ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడి ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రజాజీవనం అస్తవ్యస్తమయం కావడంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల పేదలు మూడు పూటలు నీళ్లల్లో ఉంటే అధికారులు సహాయక చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వర్షాల వల్ల గ్రామాలకు పోయే లింకు రోడ్లు దెబ్బతిని రవాణా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని, రవాణా వ్యవస్థను పునరుద్ధరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలు వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికారాన్ని పార్టీ నాయకులు ప్రజల బంధువులు పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోందని, తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పడుతున్న వర్షాలపై సమీక్ష చేసి వర్ష బాధితులకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేశారు. జనగామ నియోజకవర్గం లోని




చీటకోడూరుకు పోయే వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా శాశ్వత పరిష్కారం కొరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి,సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహరెడ్డి, లింగాల నర్సిరెడ్డి, పిట్టల సతీష్, బిర్రు సత్యనారాయణ, తాటి కనుకస్వామి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, పసరమడ్ల గ్రామ అధ్యక్షులు దేవులపల్లి నారాయణ, కురేముల రవి,కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మి, లింగాల వెంకట్ రాంరెడ్డి, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షుడు బక్క ప్రవర్ధన్, ఉపాధ్యక్షుడు గాజుల రాజు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహారం పండుగ



**చిగురుమామిడి జూలై 28 (ప్రజా మంటలు):**
మత సామరస్యానికి ప్రతీక పిరీల పండుగ అని సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీముర్తి రమేష్ అన్నారు. సుందరగిరి గ్రామంలోని మసీదు శిథిలావస్థకు చేరుకోగా గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ జేరిపోతుల జయశ్రీ బాలచందర్ దంపతులు ముందుకు వచ్చి పునర్ నిర్మించడం సంతోషకరమని అన్నారు అన్నారు. ఇట్టి మసీదు పునర్నిర్మానాన్ని ప్రారంభించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పిరీల పండుగ అనేది మతాలకు, కులాలకు అతీతంగా జరిగే పండగ అని కేవలం ముస్లిం సోదరులు అనే కాకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగని అన్నారు. ముస్లిం సోదరులు చేసిన వీరోచిత పోరాటంలో వీరమరణం పొందిన సందర్భంగా మొహరం ను పురస్కరించుకొని ఈ పీరీల పండుగ జరుపుకుంటారని అన్నారు.
గ్రామానికి చెందిన శ్రీ జయశ్రీ – బాలచంద్ర దంపతులు మసీదును పునర్నిర్మించడం అభినందనీయమని వారు గతంలో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని వారిని అభినందించారు.
ప్రతి ఒక్కరు భారతదేశం లాంటి దేశంలో కులాలకు అతీతంగా మతాల కు అతీతంగా దేవుళ్లను పూజించే ఆచారం ఉండడం చాలా సంతోషకరమని భిన్నత్వం ఏకత్వం ఉన్నటువంటి ఈ దేశంలో ఇలాంటి ఆచారాలు సంప్రదాయాలు మానవత్వాన్ని నింపుతాయని అన్నారు.
ప్రతి ఒక్కరూ సంతోషంగా పండగలు జరుపుకొని కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లాగా కలసి మెలసి ఉన్నప్పుడే భారతదేశం ప్రపంచ చరిత్రలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు కక్కెర్ల సంజీవ్ కుమార్, వంతడుపుల దిలీప్ కుమార్, గ్రామ పెద్దలు కాశ బోయిన నరసయ్య తాళ్లపల్లి రాజయ్య తాళ్లపల్లి చిన్న చంద్రయ్య రామోజీ కృష్ణమాచారి, ఎనగందుల రాజయ్య,మెడబోయిన రాజయ్య,గందే వీరయ్య తోపాటు ఫకీర్ పాష తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదును పునర్నిర్మించినందుకు శ్రీమతి శ్రీ జయ శ్రీ బాలచందర్ శాలువాతో సత్కరించడం జరిగింది.

# జిల్లాలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులు పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**జగిత్యాల జులై 28 (ప్రజా మంటలు):**
జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతుల పనులు యుద్ద ప్రాతిపదికన చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల మండలం గుండ్లపేట, అనంతారం మధ్యగల దెబ్బతిన్న రోడ్డు బ్రిడ్జిని స్థానిక శాసన సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు, కల్వర్టులు, వ్యవసాయ పంటలు, చెరువులు దెబ్బతిన్నాయని,గ్రామీణ ప్రాంత రవాణా సౌకర్యాలకు అంతరాయం కలిగాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు దెబ్బతిన్న రోడ్ల పనులు ఆయా శాఖల ద్వారా చేపట్టడం జరిగిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న 2-3 రోజుల వరకు పనులు జరుగుతున్నందున ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాల వలన వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతీ ఒక్కరు పాటించాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో శానిటేషన్ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాని, గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావడం జరిగిందని, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల ముందస్తు చర్యల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయని, పంట పొలాలు దెబ్బ తిన్నాయని వాటిని ఎన్యూమరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ నర్సింహ మూర్తి, తహశిల్దార్ నవీన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్, గ్రామస్తులు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఇన్చార్జి చైర్మన్ కార్మికు ఉద్యమ నేత ఆకుల పెంటయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.



జగిత్యాల జిల్లాలో శానిటేషన్, డ్రై డే, క్లోరినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది, ఆశ, పంచాయతీ సిబ్బంది. పర్యవేక్షిస్తున్న అధికారులు



జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి ధర్మపురి నియోజవర్గ పర్యటనలో భాగంగా జగిత్యాల రూరల్ మండల జాబితాపూర్ గ్రామ శివారు వద్ద రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు కాలుస్తున్న ఓ మహిళ దగ్గరికెల్లి కంకులు కొనుగోలు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ,జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత సురేష్ ,డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

## అలిశెట్టి రవీందర్ జన్మదిన వేడుకలు



**గొల్లపల్లి జూలై 28(ప్రజా మంటలు) :** గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘమ్ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి ఆధ్వర్యంలో చందోళి సర్పంచ్ అలిశెట్టి రవీందర్ జన్మదిన వేడుకలు పాల్గొన్న కార్యదర్శి, హి కోశాదికారి అందె లక్ష్మన్, అంకం లింబాద్రి గౌరవ అధ్యక్షులు అంకం భూమయ్య, గాజెంగి సత్తయ్య,చౌటపెల్లి రఘు,బట్టల తిరుపతి,దర్మపురి మల్లెషమ్, అంకం గణెష్,గుండేటి సత్యనారాయణ,సామల వీరాస్వామి పాల్గొన్నారు



గొల్లపల్లి తాసిల్దార్ మధుగౌడ్ కు ఆర్డిఓ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా, గొల్లపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుల బలభక్తుల కిషన్ చందోలి సర్పంచ్ అలిశెట్టి రవీందర్ చౌటపల్లి తిరుపతి అంకం భూమయ్య వీరస్వామి గజేంగి సత్తన్న వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతిష్ఠంభనతో ప్రయోజనం శూన్యం

భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభ ల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. గత శీతాకాల సమావేశాలు ఇలాగే ముగిసాయి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 20న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. మణిపూర్ మంటల పైనా పట్టింపు లేదు. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళన లతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. మణిపూర్ మంటలు, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభా పతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై పదిరోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. సభలో ఈ రోజు అయినా సమస్యలపై చర్చచేస్తారన్న భావన కలగడం లేదు. మణిపూర్ వ్యవహారంపై చర్చించాలా వద్దా అన్న నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నారు. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడాఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. అందుకు ఇటీవలి కర్నాటక ఎన్నికలే నిదర్శనంగా చూసుకోవాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....**

-ఎడిటర్

## తల్లిభాష....



కోడి,కోయలయ్య కూతలకు మెలకువ వచ్చింది. కోతికి. కూతకూస్తున్నకోయలయ్య ఉన్నచెట్టుకొమ్మ వద్దకు వెళ్ళి " అన్నా! ఆ కోడయ్యకు కూత అలవాటు పుట్టుకతో వచ్చింది. తెల్లవారక ముందే కూస్తుంటాడు, నీకు ఇది న్యాయంగా ఉందా? ఏ ప్రాణికైన మంచి నిద్రపట్టే సమయం వేకువనే. ఆ సమయంలో నువ్వు ఇలా కూతలు కూస్తుంటే మా అందరి నిద్రాభంగం కాదా ? "అన్నాడు.

"నేను నిద్ర లేచే సరికి నా భార్య కోయిల కనుపించ లేదు. అందుకే ఆమె కోసం కూతపెడుతున్నా "అన్నాడు కోయిలయ్య. " మావిచిగురులు తినడానికి వెళ్ళి ఉంటుంది. వస్తుందిలే. మమ్మల్ని ప్రశాంతంగా నిద్రపోనివ్వు "అని తన చెట్టు వద్దకు వస్తున్నకోతికి , పురివిప్పిన నెమలయ్య అమోఘమైన నృత్యం చేస్తు, కనిపించాడు. "బావా , సమయ, సందర్భం లేకుండా అర్ధరాత్రి అంకమ్మ శివాలులా, ఈచిందులేమిటి? " అన్నాడు.

"కోతిబావా! ఆకాశం అంతా మేఘాలు పట్టి చల్లటి గాలి వీస్తుంది. అహ్లాదకరమైన ఈ వాతావరణం నాకు ఎంతో ఆనందం కలిగించింది. అం దుకే నృత్యం చేస్తున్నా, చూడు, నా నృత్యం చూడటానికి ఎన్ని ఆడ నెమళ్ళు నా చుట్టూ చేరాయో "అన్నాడు.

ఏం మాట్లాడాలో తెలియని కోతి తల గీరుకుంటూ, తన చెట్టు వద్దకు వచ్చేసరికి, పూర్తిగా తెల్లవారింది.

మరి కొద్దిసేపటికి కుందేలు మామ, గుర్రం తాత కలసి కోతి చెట్టు వద్దకు వచ్చారు. "అల్లుడు నువ్వు తల్లి భాష గురించి అడిగావు కదా! గుర్రం తాత చాలాకాలం మనుషులతో కలసి సర్కస్లో పనిచేసాడు, ప్రపంచంలో చాలా దేశాలలో ప్రదర్శనలు ఇచ్చాడు. తల్లి భాష గురించి నీకు ఉన్న అనుమానాలు అడిగితెలుసుకో "అన్నాడు. "తాతా తల్లి భాష విలువ తెలియజేయి "అన్నాడు కోతి.

" తల్లి భాష అంటే అమ్మనేర్పిన భాష. అందుకే దాన్ని మాతృభాష అని కూడా అంటాం. నేడు ప్రపంచం అంతటా పలు దేశాలు, అంటే చైనా, జపాను, రష్యా, జర్మని, ఇటలి, ఫ్రాన్స్వంటి పలుదేశాలు, వారి దేశ మాతృభాషలోనే దేశ వ్యవహారాలన్నినడు పుతున్నారు. అసలు భాష అనేది ఏ దేశ ప్రజలకైనా ఊపిరివంటిది. నేడు ప్రపంచంలో రమారమి ఎనిమిది వందల కోట్ల ప్రజలు సుమారు ఆరువేల భాషలకుపైగా మాట్లాడుతున్నారు. ఇందులో దాదాపు రెండువేల, ఎనిమిదివందల భాషలు అంతరించాయి.

ముఖ్యంగా మన అన్నిభారతీయ భాషలలోతో పాటుగా తెలుగుభాషలో కూడా ఆంగ్లపదాలు వేల సంఖ్యలోవాడుకలో వచ్చిచేరాయి. ఇవి కాకుండా ఉర్దు, సంస్కృతం నుండి కూడా ఎన్నో పదాలు విరివిగా వచ్చి తెలుగుభాషలో చేరాయి. ఆంగ్లంలో ఊదాహరణకు రైల్వేస్టేషన్, బుకింగ్, టిక్కెట్, ట్రయిన్, ఫ్లాట్ఫాం, టి.సి, సిగ్నల్, ఇలా ఎక్కడ తెలుగు పదం కనపడదు. మరో ఉదాహరణ. ప్రభుత్వ వైద్యశాల, జనరల్హాస్పెటల్, ఒ.పి. డాక్టర్,నర్స్, టెస్టు, ఎక్రే, బ్లడ్టెస్టు, స్కాన్, టాబ్లెట్స్, టానిక్, ఆపరేషన్వంటి అన్ని పదాలు మనకు ఆంగ్లంలోనే కనిపిస్తాయి, వినిపిస్తాయి. ఇంకా తంతితపాల కార్యాలయం,పోస్టాఫీస్, పోస్టు, యం.వో, కవర్, కార్డు, స్టాంపు ఇలాఎక్కడా తెలుగు ఉండదు. బస్టాండ్, బస్, డ్రవర్, కండక్టర్, టిక్కెట్, స్టేజి.

ఇలా ఎన్నో వేల ఆంగ్లపదా లు మన నిత్యజీవితంలో మాట్లాడే భాషలో తిష్ట వేసుకున్నాయి.

పెద్దలు, మాతృభాషా ప్రేమికులు, తెలుగు పండితులు, భాషాభిమానులు నడుంబిగించి, ఆంగ్లపదాల స్థానంలో, తెలుగు పదాలను తయారు చేయవచ్చు. బ్రతకడానికి పలు విద్యలు, పలు భాషలు నేర్వవలసిందే. కాని, తల్లి భాషను నిర్లలక్ష్యం చేయకూడదు. జన్మనిచ్చిన మన తల్లి మనతో కొంతకాలమే ఉంటుంది. కాని ఆ తల్లి నేర్పిన తల్లిభాష కడదాక మన తోనే ఉంటుందని, మనం ఎన్నడూ మరువకూడదు" అన్నాడు గుర్రంతాత. "నిజమే, అన్నింటిలోనూ కల్తి జరుగుతుందని గగ్గోలు పెట్టెవారు తల్లిభాషలో జరిగిన కల్తిని గమనించకపోవడం శోచనీయం " అన్నాడు కోతి.

**బెల్లంకొండనాగేశ్వరరావు. చెన్నయ్ .**

## ఈ పండుని తినడం వలన సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ

ప్రకృతి, మనిషికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. అందుకనే ఏ సీజన్ లో దొరికే పండ్లను ఆ సీజన్ లో తినడం వలన.. సహజ సిద్ధమైన ఔషదాలుగా పనిచేసి..శరీరకానికి తగిన రక్షణ ఇస్తాయి. వర్షాకాలంలో దొరికే పండ్లలో ఒకటి అల్ బుకరా. ఎర్రగా.. అందంగా కనిపిస్తూ.. చూడగానే తినాలనించేలా ఉండే ఈ పండ్లు తియ్యని, పుల్లని రుచిని కలిగి ఉంటాయి. మే నుండి అక్టోబరు మధ్య మార్కెట్‌లో కనిపించినా.. ఎక్కువగా జూలై నుంచి ఆగస్ట్ మధ్యలో ఎక్కువగా లభిస్తాయి. వర్షాకాలంలో దొరికే వీటిని తినడం వలన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. ముఖ్యంగా మన శరీరంలో ఉండే విషతుల్యాలను బయటకు పంపించడంలో అల్ బుకరా మంచి సహాయ కారి. ఈరోజు అల్ బుకరా పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. సీజనల్ పండు అల్ బుకారా పోషకాల గని. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ డిలతో పాటు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.



1. మలబద్ధకం నుంచి ఉపశమనం: ఈ అల్ బుకారా పండ్లలో పుష్కలంగా ఫైబర్ ఉన్నందున మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడతాయి.

2. యాంటీఆక్సిడెంట్లు: అల్ బుకారాలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు వీటిల్లో పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

3. బ్లడ్ షుగర్ తగ్గిస్తుంది: వీటిల్లో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ.. అల్ బుకారా పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే అడిపోనెక్టిన్ అనే హార్మోన్ ఉన్నందున ఇది జరుగుతుంది. చక్కెరను గ్రహించే ఫైబర్ కూడా కలిగి ఉన్నాయి. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విధంగా ఈ పందులు టైప్ డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

4. ఎముకల ఆరోగ్యం: నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ పండ్లు బోలు ఎముకల వ్యాధి , ఆస్టియోపెనియా ప్రమాదాన్ని తగ్గించగలవు. వీటిలో విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి ఎముకల రక్షణ ప్రభావాలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. 7. బరువు తగ్గడానికి: ఈ పండ్లు చిరుతిండిగా ఆధారపడటానికి ఒక అద్భుతమైన ఆహారం. ఒక చిన్న ప్లం మీకు దాదాపు 30 కేలరీలను ఇస్తుంది. ఆకలిని తీర్చడంతో పాటు చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉన్న అనుభూతి చెందడానికి సహాయపడుతుంది.

## "విశ్వ మానవుడు సి.నా.రె"

డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిర పడింది. హనుమాజిపేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటి నుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునేవారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించేవారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథాగానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువు తున్నప్పుడు వ్రాసిన..."మారుటెన్న డో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో"

అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు –

"వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవానికింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె"

**వంటి పాటలు రాశారు.**

**కరీంనగర్ విద్యార్థి మహాసభలో --**

విజయంబు సాధించినావా – విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియటును (1948–49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమంలోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక – 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ.

విద్యార్థిగా 'సినీకవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు.

'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954–55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958–59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై,1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది.




ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి "ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి, నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళ విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయకవిత చదవగా సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4–9–1981 నుండి 7–8–1985వరకు, సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు.

విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింపబడిన సందర్భంలో,

అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవం లో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు"ని ర్వహించింది ఈ తెలుగు విశ్వ విద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయంలోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు.

మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'–'విశ్వంభర'ను నిర్మించడంలో,'మట్టీ మనిషీ ఆకాశం' వంటి వచనకవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతువర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్యరచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలనచిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్రజైన్, ఉషాఖన్నా, బప్పీలహరి వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలువారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
**9440595494**

# మణిపూర్ అమానుష ఘటనలకు ప్రధానమంత్రి బాధ్యత వహించాలి - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



**జనగామ జూలై 28 (ప్రజామంటలు):**
మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానుషపు మత ఘర్షణలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించి మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రినీ భర్తరపు చేయాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు డిమాండ్ చేశారు. సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ మాజీ ఎమ్మెల్యే అమరజీవి ఏ.సి.రెడ్డి నర్సింహ్మర 32వ వర్ధంతి సభ లో మాట్లాడారు.
మణిపూర్ లో జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తు ప్రజల మధ్య మతం పేరుతో వైశమ్యాలు రెచ్చగొట్టి కలిసున్న ప్రజలను చంపుకునేలా కుట్ర చేయడం బిజెపి మతోన్మాదానికి నిదర్శనమని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దోపిడీ, అణిచివేతకు వ్యతిరేఖంగా తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం పీడిత ప్రజల పక్షాన జరిపిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని చరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయబడిందని అన్నారు. జనగామ గడ్డపై సాయుధపోరాటంకు ముందుండి నడిపించిన ప్రజానేత, ఉద్యమ సూర్యుడు, త్యాగశీలి, అమరజీవి ఏ.సి.రెడ్డి నర్సింహ్మారెడ్డి అని అన్నారు. తొలుత స్థానిక బస్టాండ్ చౌరస్తా నుండి డప్పు కళాకారుల ప్రదర్శన బృందంతో, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. సభకు అధ్యక్షులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్, పార్టీ సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్ సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, పొదల నాగరాజు, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్, మునిగేల రమేష్, కొడెపాక యాకయ్య, ఎం.డి. అజారోద్దీన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు గట్ల కొండల్ రెడ్డి భీమగోని చంద్రయ్య గురిజాల లక్ష్మీ నరసింహ రెడ్డి ఎండి దస్తగిరి , రామావత్ మీట్య నాయక్ సిపిఎం మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్ మాచర్ల సారయ్య ప్రజ్ఞాపూర్ నర్సింలు నాయకులు తోటి దేవదానం పట్టణ కమిటీ సభ్యులు వెంకటమల్లయ్య, కళ్యాణ లింగం, పందిళ్ల కల్యాణి, పల్లెర్ల లలిత, చీర రజిత డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందీప్, ధర్మబిక్షం పాల్గొన్నారు.

# నిరు పేదలందరికి ఇండ్లు ఇవ్వాలి

## కోరుట్ల ఆర్డీవో కు వినతిపత్రం



**కోరుట్ల టౌన్ జులై 28(ప్రజా మంటలు) :** నిరుపేదలందరికి G.O 58 ప్రకారం ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ డిమాండ్ చేసింది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే-అంబేద్కర్ నగరంలోని నీరు పేద ప్రజలు గుడిసె వేసుకొని నివసిస్తున్న వాళ్లకు పట్టాలు, కరెంటు, మంచినీళ్లు, ఇవ్వాలని కోరుట్ల RDO రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా జి. తిరుపతి నాయక్ సిపిఎం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని 1200మంది నీరు పేద,దళిత, గిరిజన బలహీన వర్గాలు, మైనార్టీలు గత 110 రోజుల నుండి సంగెం రోడ్డు జంబి గద్దె పక్కన గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 923 లలోని 52 ఎకరాలు స్థలంలో గుడిసెలు వేసుకొని ఇల్లు నిర్మించుకున్నారు, భారత రాజ్యాంగంలో ప్రతి మనిషికి జీవించే హక్కు ఉన్న స్పష్టంగా పేర్కొన్న బడింది, నివసించడం, జీవించడానికి, ప్రతి ఒక్కరికిఇల్లు ఉండాలని న్యాయం స్థానాలు తీర్పులు చెప్పినాయి, కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం ఏప్రిల్ 01తర్వాత దేశంలో ఇల్లు లేని వారు ఉండకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం హమ్మి ఇచ్చార, రాష్ట్ర ప్రభుత్వం G.O.No 58 ప్రకారము ఇల్లు లేని వారికి నీరు పేదలందరికీ 125 గజాలతో పాటు గృహ లక్ష్మి పథకం కింద 5 లక్ష రూ /-ఇవ్వాలని డిమాండ్ చేశారు, పుల్లే అంబేద్కర్ నగరంలోని తాబుతో కట్టుకున్న రూమును వాళ్ళందరికీ గృహాలక్ష్మి పథకం కింద డబ్బులు/- ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి Y. పోసన్న, రజియా సుల్తానా ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కుంచం శంకర్ వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, కడకుంట్ల. నాగరాజు సిఐటియు జిల్లా నాయకుడు,గుమ్మడి రమేష్ PA నగర్ పోరాట కమిటీ కన్వీనర్,కొండన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు, CPM పట్టణం పార్టీ నాయకురాలు కాశం యశోద, A. పవిత్ర, దాసరి నర్సవ్వ, ముబీనా, విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల విధి నిర్వహణలో బదిలీలు సహజం

## - పనిచేసే చోట అంకితభావంతో పని చేయాలి -జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



**జనగామ జూలై 28 (ప్రజామంటలు):**
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా, శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో బదిలీలు సహజమని మనం పని చేసే చోట అంకితభావంతో పనిచేసి అధికారులు ప్రజల మన్ననాలు పొందాలని సూచించారు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లాలో చాలా తక్కువ కాలం పనిచేసిన అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారాని భవిష్యత్తులో విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ఎప్పటికీ జనగామ జిల్లాను మరచిపోనన్నారు, జిల్లాలో ప్రతి విభాగం నుండి అధికారులు అందరూ సహకరించాలని కలెక్టర్ గారితో ప్రత్యేక అనుబంధం ఉ ఒదని జిల్లాకు జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో గుర్తింపు వచ్చిందని గుర్తుకు చేసుకున్నారు. సభలో పాల్గొన్న కలెక్టర్ రోహిత్ సింగ్, (రెవెన్యూ) డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిపిఓ రంగాచారి, జెడ్పిసిఓ వసంత, స్టేషన్ ఘన్‌పూర్ జనగామ ఆర్డీవోలు మురళీకృష్ణ, జిల్లా అధికారులు టీజీవో టీఎన్జీవో నాయకులు ఆయనతో కలిసి పని చేసిన అనుభవాన్ని పంచుకున్నారు, అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో డిపిఓ రంగాచారి, జెడ్పిసిఈఓ వసంత, జిల్లా అధికారులు, టీజీవో నాయకుడు కొర్నిలియస్, టీఎన్జీవోస్ అధ్యక్షులు కాజా షరీఫ్, తాసిల్దార్స్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు... ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కు అభినందన సభ

**హుజురాబాద్ జూలై 28 (ప్రజా మంటలు) :** సీనియర్ పాత్రికేయులు, కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారులు, చర్చ దినపత్రిక సంపాదకులు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ "పిట్టల రవీందర్ అభినందన సభ" ఈ నెల 29వ తేదీన శనివారం హుజూరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు "పిట్టల రవీందర్ మిత్రబృందం" కన్వీనర్ సీనియర్ జర్నలిస్టు పరాంకుశం కిరణ్ కుమార్ తెలిపారు. వీణవంక గ్రామానికి చెందిన రవీందర్ జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమకారుడిగా సింగరేణి కార్మిక సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి గా మత్స్యకారుల కుటుంబాల జీవితాలపై



విస్తృత పరిశోధన చేసి, వివిధ వ్యాసాలు, పుస్తకాలు రాశారని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ వ్యాప్తికి రాష్ట్ర జేఏసీ కో-ఆర్డినేటర్ గా కీలక పాత్ర పోషించాడని, తెలంగాణ విద్యావంతల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సైతం పనిచేశారని గుర్తు చేశారు. ఆయన ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దృష్ట్యా ఆయన కు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు... ఈ సభకు... జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, "పిట్టల రవీందర్ మిత్ర బృందం" అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# రాజ్యాంగమే బహుజన్ సమాజ్ పార్టీ మ్యానిఫెస్టో

**జనగామ జూలై 28 (ప్రజామంటలు) :** బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన అమూల్యమైన భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా ఏర్పడిన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని బీఎస్పీ 5అసెంబ్లీ ప్రత్యేక ఎన్నికల ఇంచార్జీ వేముల క్రిష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో జనగామ నియోజకవర్గం ఇంచార్జీ జేరిపోతుల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నుంచి జనగామ, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, తుంగతుర్తి ప్రత్యేకంగా 5 నియోజకవర్గాల ఇంచార్జీ వేముల క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఐదు నియోజకవర్గాలలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన ప్రచారం పై బీఎస్పీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్యలు ఈ ఐదు నియోజకవర్గాలలో బహుజన్ సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా జరిగిన సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడిపడిగే చంద్రశేఖర్ ,నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్ ,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ సోమారపు ఉపేందర్,



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇరుగు మహేందర్, జనగామ నియోజకవర్గం అధ్యక్షులు నాగులపల్లి అశోక్, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఆకారపు దేవయ్య కొమ్ము రాజు, పిల్లిట్ల నీలాద్రి పాకాల ఇసాక్, పొట్ట ఆనందం ముత్యాల రాజేష్ ,చేతల అశోక్, రమేష్, జేరిపోతుల మల్లేశం తుర్కపల్లి కుమార్, ముస్త్యాల కృష్ణంరాజు, వడ్లూరి స్వామి పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సఖి భవన్ ప్రారంభోత్సవం

**జగిత్యాల జూలై 28 (ప్రజా మంటలు) :** పట్టణంలో నూతనంగా నిర్మించబడ్డ సఖి కేంద్ర భవనాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ భాష. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నిర్భయ చట్టం రూపొందించి సఖి సెంటర్ పేరుతో వన్ స్టాప్ 2019 ఏప్రిల్ 19 నుండి అన్నీ జిల్లా కేంద్రల్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పోలీస్, వైద్య సహకారం తో పాటు ఐదు రోజుల వారికీ ఉండేలా సఖి నిర్మాణం జరిగింది. చట్టాల పైన అవగాహనా లేకపోవడం ప్రధాన లోపంగా భావించవచ్చు. మహిళా సమాఖ్యల ద్వారా పలు మహిళా చట్టలకు అవగాహనా కల్పించాల్సిన అవసరం ఉంది.
ఎంత అవగాహనా కల్పిస్తే అంతటి తప్పులను తగ్గించవచ్చు. సహించలేని పరిస్థితి ఉంటేనే మహిళా బయటకు వచ్చి మాట్లాడుతుంది. గైడ్ చేసి సఖి ద్వారా న్యాయం చెయ్యాల్సిన అవసరం ఉంది. భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. బాధితురాలిని దోషిగా చూసే పరిస్థితి ఉంది. అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం విధానడాలి. సెన్సిటివిటి ని ప్రదర్శించాలి. బాధితురాలికి శిక్ష పడినప్పుడు మాత్రమే బాధితురాలికి న్యాయం జరుగుతుంది. ఒకే గొడుగు కింద 5 రకాల సేవలు అందించడం అభినందనీయం. రాజియే మార్గంగా



ముందుకు వెళ్లడం లో సఖి కీలకపాత్ర వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి ఆర్గనైజర్ జయశ్రీ మాధవ రావు, రమ లతో పాటు కౌన్సిలర్ వొద్ది లత, అదనపు కలెక్టర్ లత, ఎస్పీ ఎగ్గిడి భాస్కర్, కలెక్టర్ యాస్మిన్ భాషా, జెడ్పి వసంత, మంత్రి ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్, లైబ్రరీ, డిసిఎంఎస్ చైర్మన్ లు చంద్రశేఖర్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, డి ఈ రహమాన్, బల్దియ గోలి శ్రీనివాస్, అడ్మిన్ మనిలా కేస్ వర్కర్ శారదా, ఐసిడిఎస్ పి డి నరేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మోహర్రం పండుగ

## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.రాజయ్య

**వేలేరు జూలై 28 (ప్రజా మంటలు) :** మతసామరస్యానికి ప్రతీక మోహర్రం పండుగ అని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. వేలేరు మండలంలోని పీచర గ్రామంలో మోహర్రం(పీర్ల) పండుగ వేడుకల్లో శుక్రవారం తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి , ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నిమజ్జనోత్సవానికి ముందు పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్లకు ఎమ్మెల్యే రాజయ్య దట్టీలు కట్టి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరి సోదరిమనులందరికి ఎమ్మెల్యే డాక్టర్. రాజయ్య మోహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మోహర్రం పండుగ త్యాగానికి , స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మోహర్రం అని అన్నారు.
మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని , మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని కుల మతలకతీతంగా పీర్ల పండుగ జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఇస్లాంలో ముఖ్యమైన మానవతావాదాన్ని ప్రతిబింబించే మోహర్రం స్ఫూర్తిని మనం అందరం అనుకరిద్దామని ఎమ్మెల్యే రాజయ్య



చెప్పారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కెసిఆర్ సాధించారు అన్నారు. అలాగే సీఎం కెసిఆర్ నేతృత్వంలో అందరికీ అన్నీ విధాల మేలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాక రవీందర్, కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ జానీ,మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మత పెద్దలు మహమ్మద్ కాసిం, మహమ్మద్ అఫ్జల్, ఇన్ను, అజ్జి,అనువర్, కొలిపాక వెంకటేష్, ఇరువల కొమురయ్య, మామిడాల అశోక్,జగదీష్,గుడికందుల రాకేష్, గుడికందుల అఖిల్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల పరిశీలించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్





**హుస్నాబాద్ 28 జులై (ప్రజా మంటలు):**
హుస్నాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు వర్షపు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించి భరోసా కల్పించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హుస్నాబాద్ పట్టణం మరియు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఎల్లమ్మ చెరువు మత్తడి , పందిళ్ళ బ్రిడ్జ్ ను పరిశీలించి ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లమ్మ చెరువు గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నదని , ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ కోసం కట్టపై మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం మూడు కోట్లు కేటాయించామని హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా బతుకమ్మ ఘాట్ ఇతర అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేస్తామని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు సమన్వయంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించారని అన్నారు అలాగే రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం హుస్నాబాద్ లో నమోదు అయింది అని తెలిపారు. హుస్నాబాద్ లో భారీ వర్షాలకు కూలిన పట్టణానికి చెందిన గీగురు రజిని, జగదాంబ ఇండ్లను పరిశీలించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో సిద్దిపేట జెడ్ పి వైస్ ఛైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి శైలజ ,మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ,వైస్ చైర్ పర్సన్ ఆయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి అక్కన్నపేట్ ఎంపీపీ గుగులోతు లక్ష్మి భీలా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వరదల వల్ల నష్టపోయిన ప్రజలను, రైతులను ఆదుకోవాలి: కంతి మోహన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూలై 28 (ప్రజా మంటలు ) :** మండల పరిధిలోని గోదావరి నది తీర గ్రామాలైన ఎర్దండి, మూలరాంపూర్, గ్రామాలలో పర్యటించి గోదావరి వరద పరిస్థితి సమీక్షించినా కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా వరదలతో నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి . వరద మూలంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం అధికార పార్టీ నాయకుల ధన దాహం మరియు రియల్ ఎస్టేట్ మాయాజాలం మూలంగానే పట్టణాలు, గ్రామాలలో చిన్న వర్షం కురిసిన గాని డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేక ముంపుకు గురి కావాల్సి వస్తుంది. వరద ముంపు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం మరియు అధికార పార్టీ నాయకులు కంటితుడుపు చర్యగా నామమాత్రం చర్యలు తీసుకుంటూ, ఏదో చేస్తున్నట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారు.

కోరుట్ల నియోజకవర్గంలోని పట్టణాలు అయిన కోరుట్ల మున్సిపాలిటీ మరియు మెట్పల్లి మున్సిపాలిటీలో శాశ్వత వరద నివారణ చర్యలు తీసుకోకుండా ముంపుకు గురైనప్పుడు మాత్రమే ఫోటోలకు ఫోజులిస్తూ ప్రజలను మభ్యపెడుతూ డ్రామాలు ఆడుతున్నారు. గత మార్చి ఏప్రిల్ నెలలో అకాల వర్షాల మూలంగా రైతుల పండ్ల తోటలు, వేసంగి పంటలు నష్టపోతే ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదు . గొప్పగా నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించడమే తప్ప ఇంతవరకు ఒక్క ఎకరాకు కూడా నష్టపరిహారం చెల్లించలేదు. ఇప్పటికైనా గొప్పలు చెప్పుకోవడం మానేసి పంటలు నష్టపోయిన రైతులను, నిరాశ్రయులు అయిన ప్రజలను ఆదుకొని పట్టణాలలో గ్రామాలలో వరద నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఈరోజు గోదావరి తీర గ్రామాలలో పర్యటించి గోదావరి వరద తీవ్రతను సమీక్షించి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరడమైనది ఈ పర్యటనలో కంతి మోషే ఆనంద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎక్స్ ఎంపీటీసీలు బాశెట్టి గంగారెడ్డి , గూడ రాజా రెడ్డి, నాయకులు రెబ్బటి మల్లయ్య , సిలువేరి నందగోపాల్ ,దాసరి గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటలతో భేటి అయిన పొట్లకాయల



**సికింద్రాబాద్, జూలై 28 ( ప్రజామంటలు):**
హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటల రాజేందర్ ను శుక్రవారం ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు కలిశారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్, జమున దంపతులకు పూలబొకే ను ఇచ్చి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో బడుగువర్గాల నేత ఈటల రాజేందర్ మరింత రాణించాలని, భవిష్యత్ లో మరిన్ని పదవులు అధిష్టించాలని పొట్లకాయల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిన వెంకటరమణ, బండారి నారాయణ, కోట్ల పుష్పలత, నాగరాజు, శ్రీనివాస్ రాజ్ పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తు పనుల వివరాలు అడిగి - తెలుసుకున్న బిజెపి నాయకురాలు డా.బోగ. శ్రావణిప్రవీణ్.




**జగిత్యాల జూలై 28 (ప్రజా మంటలు):**
జగిత్యాల నియోజకవర్గం అనంతరం రోడ్డు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనంతారం- రొడ్డం బ్రిడ్జి వరద నీటి ప్రవాహానికి కొట్టుకపోగా నేషనల్ హైవే అథారిటీ వారు మరమ్మత్తు చేస్తుండగా ఎన్ హెచ్ఏఈ అమీర్ పాషా ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ. శ్రావణి అడిగి తెలుసుకొన్నారు. వారి వెంట సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, అనంతరం బూత్ అధ్యక్షులు తిరుపతి,నవీన్,ప్రశాంత్,వేణు, శ్రీనివాస్,నాగరాజు వడ్లూరి హరీష్ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అర్చక సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా సిద్ధాంతి గణేష్



**ఎల్కతుర్తి జులై 28 (ప్రజా మంటలు):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాల అర్చకులు ఎల్కతుర్తి శివాలయంలో సమావేశం ఏర్పరచుకొని దూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన అధ్యక్షుడిగా సిద్ధాంతి గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఉపాధ్యక్షులు సముద్రాల సంపద ఆచార్య కోశాధికారిగా రవికుమార్ కార్యదర్శి ప్రచార కార్యదర్శి సిద్ధాంతి సదా నిరంజన్ ముఖ్య సలహాదారులుగా సిద్ధాంతి రేణుక స్వామి సలహాదారునిగా కాపర్తి సాంబశివుడు సలహాదారునిగా శ్రీనివాస్ శర్మ వీరందరినీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది సిద్ధాంతి గణేష్ మాట్లాడుతూ మా పైన బాధ్యత ఉంచినందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు

## భారీ వర్షానికి నేలమట్టమైన ఇల్లు



**ఎల్కతుర్తి జులై 28 (ప్రజా మంటలు):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయం దగ్గరలో ఉన్న ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షానికి గోలి రజిత వైఫ్ ఆఫ్ బిక్షపతి కి చెందిన ఇల్లు నేలమట్టం అయినది వీరికి ఇద్దరు కూతుర్లు ఉండగా కూలి పనులకు వెళ్లి ఒక అమ్మాయి పెళ్లి చేయడం జరిగినది ఇంకో అమ్మాయి పెళ్లికి ఎదిగిన అమ్మాయి ఉండగా ఈ టైంలో ఇలా ఇల్లు కూలిపోవడం బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు దీనిపై ప్రభుత్వం అధికారులు స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు ఇప్పటివరకు ఎల్కతుర్తిలో ఐదు ఆరు ఇల్లు కూలిపోయినప్పటికీ ప్రభుత్వ అధికారుల స్పందన ఎక్కడ కనిపించకపోగా అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## రోడ్డుపై రోడ్డు.. దోపిడీకేది అడ్డు!



కనగల్ :అధికారులు, గుత్తేదారులకు సంపాదనకు మార్గంగా మారుతోంది. బాగున్న రోడ్డుపైనే మళ్లీ రోడ్డు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు అలవాటుగా మారింది. కనగల్ పీహెచ్‌సీ ఎదురు సందు నుంచి గ్రామ పంచాయతీ వరకు ఇటీవల సీసీ రోడ్డు వేశారు. తిరిగి దానిపైనే సీసీ రోడ్డు వేయడం, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గ్రామ పంచాయతీ వరకు, వేణుగోపాల స్వామి ఆలయం ఎదుట కూడా రెండు సార్లు సీసీ రోడ్డు వేశారు. ఇవే కాకుండా మండలంలో దొరెపల్లి, పర్వతగిరి తదితర గ్రామాల్లో రోడ్డుపై రోడ్డు వేసి నిధులు మాయం చేస్తున్నారు. సీసీ రోడ్డు నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తే .. 20 ఏళ్లకు పైగా మన్నికగా ఉంటుంది. కానీ.. ఇక్కడ గుత్తేదారుల దనార్జన, అధికారుల మామూళ్ల వ్యవహారంతో సంవత్సరం తీరిగే లోపు కంకర తేలి గుంతలమయంగా మారుతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద ఇటీవల మండలానికి రూ.5.75 కోట్లు మంజూరు కాగా చాలా వరకు వేసిన రోడ్లపై మళ్లీ వేయడానికికే ప్రయత్నాలు మొదలు పెట్టారు.. ఇప్పటికే చాలా గ్రామాల్లో సీసీ రహదారులు లేక గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కొన్ని చోట్ల మాత్రం బాగున్న సిమెంట్ రోడ్లపైనే మళ్లీ సీసీ రోడ్డు వేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఫేక్ లోన్ యాప్ జోలికి వెళ్లవద్దని ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ సూచించారు. ఎస్పీ ప్రధాన కార్యాలయంలో స్పందన నిర్వహించారు. తన భర్త చెడు వ్యసనాలకు లోనై అధిక కట్నం కోసం ఇంటి నుంచి గెంటివేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఏలూరు వన్‌టౌన్‌కు చెందిన ఓ మహిళ కోరారు. ముదినేపల్లి మండలం వైవాకలో ప్రభుత్వ చెరువులను కొంత మంది నాయకులు లీజు విషయంలో తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. స్థలం విషయంలో ఓ వ్యక్తి రూ.18 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ జంగారెడ్డి గూడెంకు చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలన్నీ సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను ఎస్పీ ఆదేశించారు. రాత్రి వేళల్లో వాహనాలను హైవేలపై నిలిపి ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం రోడ్డు సేఫ్టీ మొబైల్ సిబ్బందితో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన నిర్వహించారు. టీడీఆర్‌బీ ఎస్ఐ కె.రాంబాబు పాల్గొన్నారు.

## రూ.2.25 లక్షల లంచం తీసుకుంటూ.. అనిశాకు చిక్కిన అధికారి

ఆదిలాబాద్ :ఆదిలాబాద్ జిల్లా ఉపాధి కల్పనాధికారి కిరణ్ కుమార్ ఓ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకుడి నుంచి రూ. 2.25 లక్షలు లంచం తీసుకుంటుండగా అనిశా డీఎస్పీ భద్రయ్య నేతృత్వంలోని అధికారుల బృందం పట్టుకున్నారు. ఆయనతోపాటు సహాయ ఉపాధి కల్పనాధికారి విజయలక్ష్మి, రిమ్స్ జూనియర్ అసిస్టెంట్లు తేజను అదుపులోకి తీసుకున్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వడానికి అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

## 'మన ఊరు-మన బడి'తో విప్లవాత్మక మార్పులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి సకల సౌకర్యాలు



ఆదిలాబాద్/నిర్మల్, : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మన ఊరు-మన బడి'తో విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొదటి విడుతలో 996 పాఠశాలలు ఎంపిక చేసి రూ.309.18 కోట్లు మంజూరు చేయగా, ఆయా స్కూళ్లలో సకల సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల ఆధునిక పనులు పూర్తి కాగా, రేపు పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు 42 బడులు ముస్తాబై సిద్ధంగా ఉన్నాయి. సమైక్య పాలకుల పట్టింపులేనితనంతో కళావిహీనంగా మారిన విద్యాలయాలు, నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. మరోవైపు సర్కారు నిర్ణయంతో రూపాయి ఖర్చు లేకుండా ఆంగ్ల విద్య అందుతుండగా, నిరుపేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో 'మన ఊరు-మన బడి' మొదటి విడుతలో 248 పాఠశాలలు ఎంపికయ్యాయి. రూ.109.84 కోట్లు మంజూరు చేయగా, ఆధునిక పనులు కొనసాగుతున్నాయి. మండలానికి రెండు చొప్పున 36 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, అందులో 23 పాఠశాలల్లో 100 శాతం పనులు పూర్తయ్యాయి. 16 పాఠశాలల్లో ప్లాంటేషన్ పనులు అయిపోగా, 22 బడులకు గ్రీన్‌చాక్ బోర్డులు వచ్చాయి. మరో 8 స్కూళ్లలో పెయింటింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. 97 పాఠశాలల్లో కిచెన్‌షెడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 57 చోట్ల పూర్తయ్యాయి. టాయిలెట్లు 155 మంజూరు కాగా, 109 చోట్ల నిర్మాణం పూర్తి చేశారు. ప్రహరీలు 135 మంజూరుకాగా, 100 చోట్ల పూర్తయ్యాయి. పాఠశాలలకు రంగులు వేయడం, తాగునీటి వసతి, ఎలక్ట్రికల్ వర్కులు, బోర్డుల ఏర్పాటు, ఫర్నిచర్, తరగతి గదులను రిపేర్ చేయించడంలాంటి పనులు దాదాపు ప్రతి బడిలోనూ జరుగుతున్నాయి. ప్రస్తుతం పనులు పూర్తయిన వాటిలో 10 పాఠశాలలను ఫిబ్రవరి ఒకటిన ప్రారంభించనున్నారు. నియోజకవర్గానికి మూడు చొప్పున మంచిర్యాలలో సబ్బేపల్లి, పద్మాన్‌పల్లి, గుళ్లకోట, చెన్నూరు నియోజకవర్గంలో ఎంపీపీఎస్ ఫిల్టర్‌బెడ్, దీపక్‌నగర్, పౌనూర్, బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఎంపీపీఎస్ ఇన్‌లైన్-2, గోపాల్‌నగర్, పల్లంగూడ సహా ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలోని పొనకల్ పాఠశాలలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో 678 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 466 ప్రాథమిక, 105 ప్రాథమికోన్నత, 107 ఉన్నత పాఠశాలలు కలవు. ఇందులో 'మన ఊరు-మన బడి'లో భాగంగా మొదటి దశలో 141 ప్రాథమిక, 36 ప్రాథమికొన్నత, 60 ఉన్నత పాఠశాలలు కలిపి 237 బడులను అధికారులు ఎంపిక చేశారు. ఈ బడుల మరమ్మతు కోసం రూ.82 కోట్లతో అంచనాలు తయారు చేశారు. రూ.30 లక్షల లోపు అంచనా వేసిన 200 పాఠశాలల్లో 146 స్కూళ్లకు 10 శాతం అడ్వాన్స్ రూపంలో రూ.1.81 కోట్లు చెల్లించారు. పనులు జరుగుతున్న వాటికి రూ.9 కోట్ల వరకు బిల్లులు ఇచ్చారు. ఈ నిధులతో అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు అనేక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 735 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మొదటి విడుత కింద 260 బడులను 'మన ఊరు-మన బడి' పథకం కింద అధికారులు ఎంపిక చేశారు. ఇందుకోసం రూ. 81.86 కోట్లు కేటాయించారు.

## 'పోడు' పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి




నిర్మల్ : రాష్ట్రంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందించేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వచ్చే నెలలో పోడు రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 1వరకు అన్ని జిల్లాల్లో అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతుల సంఖ్య, విస్తీర్ణం, వచ్చిన దరఖాస్తులు, పరిశీలనలో ఉన్న దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జిల్లాల్లో సబ్ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్న మన ఊరు-మనబడి పాఠశాలల ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఇప్పటివరకు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, అటవీ భూముల సంరక్షణ, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వచ్చే నెలలో పోడు రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 1వరకు అన్ని జిల్లాల్లో అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆయిల్‌ఫాం సాగును ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో కలెక్టరేట్ సమీకృత భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమో షన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ముషారఫ్ అలీ ఫారూఖీ, సిక్తా పట్నా యక్, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు, అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్ నటరాజ్, డీఈవోలు రవీందర్‌రెడ్డి, ప్రణీత, జిల్లా వైద్యాధికారులు ధన్‌రాజ్, నరేందర్ రాథోడ్, డీఎఫ్‌వో రాజశేఖర్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పీ శ్రీజ, ఆర్డీవో రమేశ్ రాథోడ్,డీఆర్వో లోకేశ్వర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ అశోక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానేరులో ఆగని ఇసుక రవాణా



పెద్దపల్లి :మానేరు నదిపై పర్యావరణ అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న ఇసుక క్వారీల నుంచి ఇసుక తవ్వకాలు, రవాణాను నిలిపివేయాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా రవాణా కొనసాగుతూనే ఉన్నది. ఆయా క్వారీల్లో ఇసుక తవ్వకాలను కాంట్రాక్టర్లు నిలిపి వేసినప్పటికీ, స్టాక్ యార్డుల నుంచి ఇసుకను తరలించేందుకు మాత్రం ఆన్‌లైన్ బుకింగ్‌ను టీఎస్‌ఎండీసీ ఆపడం లేదు. ఈ నెల 24వ తేదీ నుంచి ఇప్పటి వరకు మానేరు నదిపై గల కదంబాపూర్, తొగర్రాయి, మడక 1, మడక 2, గుండ్లపల్లి 1, గుండ్లపల్లి 2, పొత్కపల్లి 2, కనగర్తి 1, కనగర్తి 2, గోపాల్‌పూర్, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, కిష్టంపేట్, గోపాల్‌పూర్ క్వారీల నుంచి ఒక లక్షా 17 వేల 775 టన్నుల ఇసుకను బుకింగ్ చేసి రవాణా చేశారు. సోమవారం కూడా 564 ఆర్డర్ల ద్వారా 17,431 టన్నుల ఇసుక బుకింగ్ చేయడం గమనార్హం. జిల్లాలోని సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్, ముత్తారం, మంథని మండలాల్లో మానేరు నది విస్తరించి ఉన్నది. మానేరు నదిలో నీటిని నిల్వ చేసేందుకు గాను సుమారు 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చెక్‌డ్యామ్‌లను మంజూరు చేశారు. ఈ పనులు పూర్తికాక ముందే చెక్ డ్యామ్ లోపల ఇసుక నిల్వలు పేరుకు పోయాయని, దానిని డీసిల్టింగ్ చేస్తేనే చెక్ డ్యామ్‌ల్లో నీళ్లు నిల్వ ఉం టాయని ఆయా శాఖల అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. ప్రభుత్వం ఇసుక రీచులను గుర్తించే బాధ్యతను టీఎస్‌ఎండీసీకి అప్పగించింది. దీంతో మొత్తం 25 క్వారీలను గుర్తించి కోటి 32 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడుకునేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం 25 క్వారీలకు టెండర్లు ఆహ్వానించినప్పటికీ, 18 క్వారీలకు మాత్రమే అనుమతులు ఇచ్చారు. మానేరు నుంచి ఇసుకను తోడడం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పాటు పర్యావరణ సమతుల్యం దెబ్బతింటున్నదని, రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అనారోగ్యం బారిన పడుతున్నారని మానేరు తీరప్రాంతాల గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వారీలను నిలిపి వేయాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకోలేదు. గత ఏడాది ఏప్రిల్ నుంచి క్వారీలను ఆరంభించారు. ఇప్పటి వరకు 1,12,186 ఆర్డర్ల ద్వారా 32 లక్షల 98 వేల 505 టన్నుల ఇసుకను అధికారికంగా తరలించారు. తద్వారా ప్రభుత్వానికి 162 కోట్ల రూపాయల వరకు ఆదాయం సమకూరింది. స్టాక్ యార్డుల వద్ద సుమా రు 8 లక్షల టన్నుల వరకు ఇసుక నిల్వలు ఉన్నాయి. అనధికారికంగా పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోయింది. ఎక్స్‌ట్రా బకెట్ల పేరిట కొంత, వేబిల్లులు లేకుండా కొంత ఇసుకను కాంట్రాక్టర్లు అక్రమంగా తరలించారు. ఇదే అదనుగా భావించిన స్థానికంగా ఉండే ట్రాక్టర్ల యజమానులు సైతం ప్రతి రోజు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుక తవ్వకాలను నిలిపి వేసేందుకు మడకకు చెందిన అంబటి కరుణాకర్‌రెడ్డి 'మానేరు పరిరక్షణ సమితి'ని ఏర్పాటు చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండానే ఇసుకను తోడుతున్నారని ఆయన మరికొందరుతో కలిసి చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యూనల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు గత నెల 23న టీఎస్‌ఎండీసీ పర్యావరణ అనుమతులను సమర్పించనందున తవ్వకాలను నిలిపివేయాలని, అనుమతులు మొత్తానికే లేకుంటే క్వారీలను మూసివేయాలని కోర్టు ఆర్డర్ వేసింది.

## ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ : ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యల విన్న పాలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. వెం కట్రావు ఆదేశించారు.కలెక్టరేట్ సమా వేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి 86ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీక రించిన ఫిర్యాదుల పరిష్కారాన్ని ఆయా అధికారు లు జాప్యం చేయొద్దని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు తేజస్‌నందలాల్ పవర్, కె. సీతా రామారావు, డీఆర్డీవో యాదయ్య, జడ్పీ సీఈవో జ్యోతి, ఆర్డీవో అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. – జడ్చర్ల మండల కేంద్రంలో, భూత్పూర్ మండలం తాడిపర్తిలో ఉన్న దేవదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జడ్చర్లకు చెందిన సామాజిక వేత్త అనిల్ కుమార్ ప్రజావాణి కార్యక్రమంలో వినతిని సమర్పించారు. – సర్వే నెంబర్ 523లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలిచ్చిందని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని అధికారులు నమ్మబలికి ఉన్న పట్టాలను వెనక్కి తీసుకున్నారని పాలమూరు పట్టణ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొ చ్చారు. తమకు డబుల్ బెడ్ రూము ఇళ్లు ఇవ్వా లని కోరారు. – రెండు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉ న్న ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సహకాలు, అ లాగే దివ్యాంగుల పరికరాలు పంపిణీ చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సభ్యులు ప్రజావాణిలో వినతిని సమర్పించారు.

# తుదిదశలో ఆధార్ అనుసంధానం



మంచిర్యాల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు సంబంధించిన ఆధార్‌కార్డు అనుసంధానం ప్రక్రియ జిల్లాలో వేగంగా కొనసాగుతోంది. ఈనెల మొదటివారంలో దీన్ని ప్రారంభించగా ఇప్పుడు తుదిదశకు చేరింది. ఉపాధిహామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో కూలీల ఆధార్ వివరాలను సేకరించి వారి జాబ్‌కార్డులకు అనుసంధానం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 88.34శాతం పూర్తయింది.. ప్రారంభంలో మందకొడిగా సాగి ప్రస్తుతం గాడినపడింది. ఉపాధిహామీ పథకంలో గతంలో ఒకరి పేరు మీద మరొకరు కూలీ పనిచేసి డబ్బులు తీసుకునేవారు. తల్లిదండ్రుల స్థానంలో కొడుకు, కూతురో పనిచేసేవారు. ప్రస్తుతం అలాంటి అక్రమాలకు తావులేకుండా సంస్కరణలు తీసుకొస్తున్నారు. కూలీల ఆధార్ వివరాలను వారి జాబ్‌కార్డులకు అనుసంధానం ప్రక్రియ చేపట్టడంతో పాటు ఈనెల నుంచే ఆన్‌లైన్‌లో కూలీల హాజరు నమోదు చేసి నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్‌లో వివరాలు పొందుపరుస్తున్నారు. తద్వారా పనుల్లో అవకతవకలు జరిగే ఆస్కారముండదు.జిల్లాలో ఆ నెల 30 మధ్యాహ్నం వరకు 88.34 శాతం మంది కూలీలకు సంబంధించిన ఆధార్‌నెంబర్లను జాబ్‌కార్డులకు అనుసంధానం పూర్తి చేశారు. మిగిలిన 11.66 శాతాన్ని త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలంలో అత్యధికంగా ఆధార్ అనుసంధానం 93.93 శాతం పూర్తిచేశారు. భీమారం, లక్షెట్టిపేట, మందమర్రి, కోటపల్లి, చెన్నూర్, కన్నెపల్లి మండలాలు ఆతర్వాత వరుసలో ఉన్నాయి. ఆ మండలాల్లో 90శాతానికి పైగా అనుసంధానం పూర్తయింది. ఇక బెల్లంపల్లి మండలంలో అత్యల్పంగా 80.41శాతం పూర్తి చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల ఆధార్ వివరాల నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈప్రక్రియను త్వరలోనే నూరుశాతం పూర్తి చేస్తాం.

# ప్రతికూలతలపై ఉపాధ్యాయుల ఆందోళన



ఆసిఫాబాద్:పాఠశాలల్లో బదిలీ దరఖాస్తుల పరిశీలన సోమవారం ప్రారంభం కాగా ఉపాధ్యాయుల్లో కలవరం మొదలైంది. దరఖాస్తు సమయంలో కేటాయిస్తున్న పాయింట్లను పరిశీలించుకొని తమకు బదిలీలో లభించే స్థానంపై ఆందోళన చెందుతున్నారు. గతంలో డీ కేటగిరీలో చూపిన మారుమూల గ్రామాలను ఈ సారి హెచ్ఆర్‌ఏ ఆధారంగా కేటగిరీ 2, 3లో చూపించడంపై సంబంధిత ఉపాధ్యాయులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమకు కేటగిరీ పాయింట్లలో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. రహదారి సౌకర్యానికి, రవాణా సదుపాయానికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను డీ కేటగిరీ లేదా 4వ కేటగిరీ పాఠశాలలుగా గుర్తించేవారు. ఇక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు బదిలీ సమయంలో అధిక పాయింట్లు కేటాయించేవారు. తద్వారా బదిలీల్లో వారికి మైదాన ప్రాంత పాఠశాలలకు అవకాశం ఉండేది. ప్రస్తుత బదిలీల్లో కేటగిరీ పాయింట్లకు మారుమూల ప్రాంతాలు అనే ప్రాధాన్యం కాకుండా హెచ్ఆర్‌ఏ ఆధారంగా ఇవ్వడంతో సంబంధిత ఉపాధ్యాయులకు, మైదాన ప్రాంత ఉపాధ్యాయులకు తేడా లేకుండా పోతోంది. జిల్లాలో మండలకేంద్రంలో పనిచేసినవారికి, మారుమూల ప్రాంతాల్లో పనిచేసిన వారికి ఒకే ప్రాధాన్యమివ్వడం సహేతుకంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో గత బదిలీల్లో డీ కేటగిరీ గుర్తించిన 148 పాఠశాలలు ఇప్పుడు కేటగిరీ 2, 3 కిందికి వచ్చాయి. అక్కడ పనిచేస్తున్న సుమారు 300 మంది ఉపాధ్యాయులకు బదిలీల్లో నష్టం జరుగుతోందని ఉపాధ్యాయ సంఘాలు వివరిస్తున్నాయి. ప్రస్తుత బదిలీల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ, డయాలసిస్ లాంటి గుర్తించిన వ్యాధులతో బాధపడుతున్న జిల్లాలోని ఉపాధ్యాయులకు ఆదిలాబాద్‌లోని మెడికల్ బోర్డు రిమ్స్ నుంచి ధ్రువపత్రం తీసుకురావాలని పేర్కొనడంతో.. సమయం లేక అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులు అసౌకర్యానికి గురవుతున్నారు. వారికి జిల్లాలోని మెడికల్ బోర్డులో ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని కోరుతున్నారు. ఆసిఫాబాద్ మండలంలోని దానాపూర్ ప్రాథమిక పాఠశాలలో రాథోడ్ స్వాతి మూడేళ్లుగా పనిచేస్తోంది. ఈ గ్రామానికి మూడు కిలోమీటర్ల మేర రహదారి లేక అడవి మార్గమే దిక్కు. గతంలో డి కేటగిరిలో ఉన్న ఈ పాఠశాలను హెచ్ఆర్‌ఏ ఆధారంగా కేటగిరీ 2లోకి చేర్చారు. దీంతో ఆమెకు బదిలీల్లో పాయింట్లు తగ్గి తను కోరుకున్న ప్రాంతానికి వెళ్లే అవకాశం కోల్పోయింది. తన భర్త నిర్మల్ జిల్లా భైంసా పీహెచ్‌సీలో పనిచేస్తున్నారు. స్వాతి ఏడాదిలోపున్న బాబుతో ఒంటరిగా ఉంటోంది. డిప్యుటేషన్ ఇవ్వాలని అధికారులను కోరినా ఫలించలేదని, బదిలీలో కూడా అన్యాయం జరుగుతోందని సోమవారం వాపోయింది. బదిలీల్లో డీ కేటగిరీ తొలగించి మారుమూల గ్రామాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అన్యాయం చేశారు. వ్యాధిగ్రస్తుల ధ్రువీకరణ పత్రం ఆసిఫాబాద్‌లోనే ఇచ్చేలా చూడాలి. స్పౌజ్ బదిలీల విషయంలో సమీప పాఠశాలలను ఎంపిక చేసే నిబంధనను తొలగించాలి. అవివాహితలను సెల్ఫ్ డిక్లరేషన్‌కు అనుమతించాలి.

# అన్నదాతకు కొత్త కష్టం..చోరీలతో తీవ్ర నష్టం



ఆదిలాబాద్:జిల్లాలో అన్నదాతలకు కొత్తకష్టం వచ్చింది. ఇంతకాలం కాలంకలసిరాకపోవడం, పంటవిక్రయాల్లో ఇబ్బందులు వారిని నష్టపర్చగా ఇప్పుడు దొంగలు కూడా రైతులనే లక్ష్యంగా చేసుకున్నారు. వ్యవసాయ పరికరాలను దొంగిలించడం కలకలం సృష్టిస్తోంది. ఆదిలాబాద్ గ్రామీణం, తాంసి, భీంపూర్, జైనథ్, బేల, ఇచ్చోడ, బోథ్, బజార్‌హత్నూర్ మండలాలతోపాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో దొంగల బెడద ప్రజలను కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. సాధారణంగా ఒక్కో సెట్‌లో 5 స్ప్రింక్లర్లు, 25 పైపులు, 1 కనెక్టర్, 1 ఎల్‌బో, 1 ఎండ్‌క్యాప్‌తో కలిపితే దాదాపు రూ.30 వేల విలువ ఉంటుంది. వన్యమృగాల నుంచి పంటను కాపాడుకునేందుకు అమర్చే బ్యాటరీతో నడిచే సోలార్ కంచె ధర రూ.9 వేల నుంచి రూ.15 వేల వరకు ఉంటుంది. విద్యుత్తు మోటా రు ధర దాదాపు రూ.30 వేలు. అయితే దొంగలు ఇటువంటి వాటిని ఎత్తుకెళ్లి బయట విక్రయిస్తున్నారు. స్ప్రింక్లర్ల సెట్‌ను విక్రయిస్తే రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు, సోలార్ కంచెను విక్రయిస్తే రూ.2 వేల లోపు, విద్యుత్ మోటర్లు అయితే రూ.6 వేల వరకు ధర వచ్చే అవకాశం ఉంది. కేవలం రోజు వారీ కూలీ కోసమే దొంగతనాలు జరుగుతున్నట్లు వెల్లడవుతోంది. మొన్నటి వరకు రైతుల ఇంటి ముందు కట్టేసి ఉంచిన ఎడ్లను దొంగతనం చేసి, కొంతమంది దళార్లతో ఆదిలాబాద్, కిన్వట్, జైనూర్ తదితర ప్రాంతాల్లోని సంతకు తెల్లవారక ముందే తీసుకెళ్లి అమ్ముతున్నారు. తాజాగా యాసంగి పంటకు అమర్చుకున్న పైపులు, విద్యుత్తు మోటార్లు, సోలార్ పరికరాల చోరీకి గురవుతుండటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇవి చిన్న చిన్న దొంగతనాలని కేసులు నమోదు చేయడానికి పోలీసులు ఇష్టపడకపోవడం వీటికి అడ్డులేకుండా పోతోంది. రైతులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో పోలీసుల గస్తీ పెంచితే దొంగతనాలను అరికట్టడంలో కొంతవరకు ఫలితం ఉంటుంది ఆదిలాబాద్, మహారాష్ట్రలోని కిన్వట్, పాటన్‌బోరి, పాండర్‌కవాడలో పాత ఇనుము కొనుగోలు చేసే కొంతమంది దుకాణదారులను విచారిస్తే.. దొంగల జాడ తెలిసే అవకాశం ఉంది. చోరీ సామగ్రినంతా ఆదిలాబాద్, కిన్వట్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం. బోథ్‌లో ఇటీవల అర్ధరాత్రి నలుగురు దొంగల ముఠా సంచరిస్తున్న ఘటన సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. తాజాగా పట్టపగలు ఇదే మండలం కనుగుట్ట శివారులో దొంగల ముఠా.. చేనులో పత్తి తీస్తున్న మహిళలను బెదిరించడం కలకలం సృష్టించింది. వారి అరుపులు, కేకలు విన్న గ్రామసులంతా రావడంతో ముఠా పరారైంది. దీంతో గుంపులు, గుంపులుగా రైతులంతా పత్తి చేలల్లో దొంగల కోసం గాలింపు చేపడుతున్నారు.

# మలివిడత దళితబంధు ఊసేదీ?



పెద్దపల్లి:దళితబంధు పథకం కింద రెండో విడత యూనిట్లు ఎప్పుడు మంజూరు చేస్తారో స్పష్టత కరవైంది. 2021 ఆగస్టులో 16న ఈ పథకాన్ని సీఎం కేసీఆర్ హుజురాబాద్‌లో ప్రారంభించారు. మొదట్లో ప్రతీ నియోజకవర్గానికి 100 యూనిట్లు మంజూరు చేశారు. ఈ లెక్కన జిల్లాలోని రామగుండం నియోజకవర్గానికి 100 యూనిట్లు, పెద్దపల్లి నియోజకవర్గానికి 100, మంథని నియోజకవర్గానికి 40, ధర్మారం మండలంలో 19, కలిపి మొత్తం 259 యూనిట్లను మంత్రి కొప్పుల చేతుల మీదుగా గతేడాది జులై 29న పంపిణీ చేశారు. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 7.95 లక్షల జనాభా ఉంది. ఇందులో దళితుల జనాభా 18.85 శాతం అంటే 1,49,994 మంది ఉన్నారు. ప్రభుత్వం ఇటీవలే రెండో విడత కింద ప్రతీ నియోజకవర్గానికి 1,500 యూనిట్లు కేటాయిస్తామని ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ సవరణలు చేసి నియోజకవర్గానికి కేవలం 500 యూనిట్లు మాత్రమే పంపిణీ చేస్తామని ప్రకటించడంతో దళితులు ఎస్సీ కార్యాలయం, ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలు పారదర్శకంగా జరగడం లేదని, అధికార ప్రజాప్రతినిధులకు చెందిన నేతలకు, నాయకులకు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు వరంగల్ జిల్లా నుంచి కొందరు కోర్టును ఆశ్రయించి స్థానిక శాసనసభ్యులకు ఎంపిక అధికారాలు కాకుండా సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఇచ్చి అర్హులైన దళితులకు పథకం కేటాయించాలని కేసు వేశారు. దీంతో ఈ స్టే కూడా నడుస్తుంది. యూనిట్ల ఎంపికకు ప్రభుత్వం కొన్ని విభాగాలను ఎంపిక చేసింది. వ్యవసాయం, తయారీ పరిశ్రమలు, చిల్లర, టోకు దుకాణాలు, రవాణా, సేవా, సరఫరా పశు సంవర్ధక రంగాల్లో సెక్టార్లుగా విభజించి ఆయా రంగాల్లో యూనిట్లను అందించి ఈ విభాగాధిపతులకే క్షేత్రస్థాయిలో పూర్తి పర్యవేక్షణ అధికారాలు కట్టబెట్టింది.లి ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం రుణం లేని రూ.10 లక్షలు వారి బ్యాంకు ఖాతాకు మళ్లిస్తోంది. లబ్ధిదారుడికి ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే నష్టపరిహారంగా రక్షణ నిధి కింద రూ.10 వేలు జమ చేసుకుని మిగిలిన రూ.9.90 లక్షలు వారి ఖాతాకు మళ్లిస్తున్నారు. 259యూనిట్ల కింద రూ.25.90 కోట్లు మంజూరు చేయగా, రూ.25.90 లక్షలు రక్షణనిధి కింద జమ చేశారు. 75 ట్రాక్టర్లు, 60 కార్లు, 6 జేసీబీలు, 17 ఫొటో స్టూడియోలు, మిగిలిన 100 యూనిట్లలో సెంట్రింగ్ దుకాణాలు,టెంట్‌హౌస్‌లు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, చెప్పుల దుకాణాలు, ఇతరత్రా యూనిట్లను లబ్ధిదారులకు అందించారు.జులై 29న తర్వాత 6 నెలలు దాటినా ఇప్పటి వరకు అదనంగా ఒక్కరికి పథకం కింద యూనిట్ పంపిణీ చేయలేదు. రెండో విడత పంపిణీకి సంబంధించి ఎలాంటి ప్రభుత్వ ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం మరోమారు స్పష్టమైన ప్రకటన చేసే వరకు ఆశావాహులు ఎవరూ కార్యాలయానికి రావొద్దు. ఇప్పటికే 259 యూనిట్లు పంపిణీ చేయగా అవీ విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షిస్తున్నాం. ఎప్పటికప్పుడూ దళిత బంధు యాప్‌లో అన్నీ వివరాలు నిక్షిప్తం చేస్తున్నాం.

# విద్యుత్తు కోతలు.. ఉపాధి కష్టాలు




పెద్దపల్లి: చెట్లు విరిగిపడలేదు.. ఇతర ఉపద్రవాలేవీ ముంచుకు రాలేదు.. కానీ కరెంటు కష్టాలు మాత్రం తప్పడం లేదు.. ఒకటి, రెండు రోజులు కాదు.. పది రోజులుగా జిల్లా కేంద్రంలో ఇదే సమస్య వెంటాడుతుండడంతో చిన్నతరహా పరిశ్రమలు, వర్క్ షాపులు నడుపుకునే వారి ఉపాధి ప్రమాదంలో పడింది. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో యంత్రాలు నడవడం లేదు. దీంతో కార్మికులకు పని లేకుండా పోతోంది. గతంతో ఎన్నడూ లేని విధంగా కోతలు విధించడం, అందులో పనులు ఎక్కువగా జరిగే సమయంలోనే సరఫరా నిలిచిపోతుండటంతో సమస్య ఏర్పడింది. ఆదివారం నుంచి శనివారం వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఇదే సమస్య ఉండడంతో కార్మికులు దుకాణాలు తెరిచి ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. విద్యుత్తు లైన్ల పనులు, ఉపకేంద్రం మరమ్మతుల పేరుతో రోజుల తరబడి కోతలు విధించడం సమస్యగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎద్దపల్లి పట్టణానికి విద్యుత్తు సరఫరా కోసం రెండు ఉపకేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో ఒకటి మరమ్మతుల నిర్వహణ చేపడితే మరో దాని నుంచి సరఫరా చేయొచ్చు. కానీ అధికారుల అత్యుత్సాహంతో రెండు ఉపకేంద్రాలకు ఒకేసారి నిర్వహణ మరమ్మతులు చేస్తున్నారు. ఇక సుగ్లాంపల్లిలోని 33/11 కేవీ ఉపకేంద్రం నిర్వహణ మరమ్మతులు చేసే సమయంలో రాఘవపూర్ ఉపకేంద్రం నుంచి జిల్లాకేంద్రానికి విద్యుత్తు సరఫరా చేసే వెసులుబాటుంది. కొన్నేళ్లుగా ఇలాంటి అవకాశాన్ని విద్యుత్తు అధికారులు వినియోగించుకోవడం లేదు. కనీసం ప్రత్యామ్నాయాలపై ఆలోచనకూ ప్రయత్నాలు చేయకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడింది. అలాగే విద్యుత్తు అధికారుల్లో ఎక్కువ శాతం అధికారులు స్థానికంగా నివసించకుండా కరీంనగర్ నుంచి రాకపోకలు సాగిస్తుండటంతోనే పట్టణ ప్రజల కష్టాలు కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన ఎండు మిరప



ఖమ్మం:ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఎండు మిరప పోటెత్తింది. సుమారు 50వేల బస్తాల సరకు వచ్చింది. విపణిలో ఎటు చూసినా ఎర్రబంగారమే. ఈ సీజన్‌లో ఇవే అత్యధిక నిల్వలు కావటం విశేషం. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూ డెం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట, ఏపీలోని వివిధ జిల్లాల రైతులు పెద్దఎత్తున ఇక్కడ మిరప విక్రయిస్తున్నారు. వారం రోజులుగా మిరప నిల్వలు పెరుగుతున్నాయి. పది రోజుల క్రితం క్వింటా మిరప గరిష్ఠ ధర రూ.19,700 ఉండగా ప్రస్తుతం రూ.18,700కు పడిపోయింది. కొద్ది రోజుల వ్యవధిలోనే క్వింటాకు రూ.1,000 వరకు తగ్గటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఖమ్మం విపణిలో మిరప వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను దగా చేస్తున్నారు. అదను చూసి అందినకాడికి దండుకుంటున్నారు. జెండా పాట క్వింటా గరిష్ఠ ధర రూ.18,700గా నిర్ణయించారు. నాణ్యత సరిగా లేదనే సాకుతో క్వింటా సరకును రూ.15వేల నుంచి రూ.17వేల చొప్పున కొన్నారు. రైతులు క్వింటాకు రూ.3వేలు–4వేలు నష్టపోతున్నారు. నమూనా ధర క్వింటా రూ.17,500 ఉన్నప్పటికీ చాలామంది వ్యాపారులు రూ.12వేల నుంచి రూ.13వేల వరకు కొంటున్నారు. కనిష్ఠధర క్వింటా రూ.12వేలు కాగా రూ.7వేల నుంచి రూ.8వేల వరకు తగ్గించి ఖరీదు చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు తాలు మిరప క్వింటా ధర రూ.10,500 పలికింది. సోమవారం క్వింటా ధర రూ.9,600గా నిర్ణయించగా రూ.5వేలు– రూ.6వేల మధ్యే కొన్నారు. ఈ సారి కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. కూలీలను ఆటోలో రవాణా చేసేందుకే రోజుకు రూ.2వేల వరకు ఖర్చవుతోంది. మార్కెట్‌కు సరకు తెస్తే వ్యాపారులు తగ్గించి కొంటున్నారు. ముందు ఒక ధర చెప్పి తర్వాత తగ్గిస్తున్నారు. చాలా నష్టపోతున్నాం.నూనావత్ రెడ్డి, మంగళగూడెం ఈ ఏడాది ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. మార్కెట్‌కు తెచ్చిన మిరప బస్తాలను క్వింటా రూ.17,000 చొప్పున కొన్నారు. మొన్న క్వింటాకు రూ.20వేల వరకు ధర పలికింది. ఇప్పుడు ఎందుకు తగ్గిస్తున్నారో అర్థం కావటం లేదు. గిట్టుబాటు కాని ధరతో వ్యవసాయం చేయలేం. ధర తగ్గకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# తగ్గనున్న రసాయన ఎరువుల వాడకం

## రైతులకు పెట్టుబడి ఖర్చులు ఆదా



పంటలకు పోషకాలు ఎంతో అవసరం. వాటిల్లో అతి ముఖ్యమైనది భాస్వరం. ఈ పోషకాన్ని పంటలకు అందించేందుకు రైతులు పాస్ఫరస్ ఉన్న రసాయన ఎరువులను అధికంగా వాడుతుంటారు. అయితే.. అందులో కొంత భాగాన్ని మాత్రమే మొక్కలు గ్రహిస్తుండగా.. ఎక్కువ శాతం భూమిలోనే పేరుకు పోయి నిల్వ ఉంటుంది. దీన్ని కరిగించి మొక్కలకు అందించేందుకు పాస్ఫరస్ సాయిలబులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్‌బీ) ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. దీనివాడకంతో ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువగా ఉంటుందని, ఫలితంగా పెట్టుబడి ఖర్చు ఆదా అవుతుందని సూచిస్తున్నారు. భాస్కరం మొక్కల వేర్లు ధృడంగా వచ్చేందుకు, పంట చేలు ఏపుగా పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతుంది. మొక్కలకు ఈ పోషకాన్ని అందించేందుకు రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడుతున్నారు. అయితే.. కాంప్లెక్స్ రూపంలో వేసే భాస్వరంలో కొంత భాగం మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. ఎక్కువ భాగం భూమిలోనే నిల్వ ఉండి పై పొరను గట్టిపరుస్తుంది. దాంతో రైతులు ఆశించిన స్థాయిలో పంట చేలు పెరుగవు. ఈ క్రమంలో మళ్లీ ఎరువులు వేస్తూ అధిక మోతాదులో వినియోగించి పెట్టుబడి ఖర్చు పెంచుకుంటున్నారు. భూమిలో భాస్వరం నిల్వలు పెరిగిపోవడంతో సేంద్రియ కర్బనం తగ్గిపోయి నేల సారవంతం కోల్పోతుంది. ఫలితంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. ఈ పరిస్థితుల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి.. సేంద్రియ, జీవ ఎరువులు వాడాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. పీఎస్‌బీలో ఉండే బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు భూమిలో ఎన్నో ఏండ్ల నుంచి మొక్కలకు లభ్యం కాని స్థితిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తాయని చెప్తున్నారు. పాస్ఫరస్ సాయిలబులైజింగ్ బ్యాక్టీరియా మార్కెట్‌లో పౌడర్, ద్రవ రూపంలో లభిస్తుంది. వీటి ధర కూడా తక్కువే. ఎకరానికి సరిపోయే పీఎస్‌బీ రూ.400లోపే ఉంటుంది. ఎకరానికి 2 కిలోల పీఎస్‌బీ పౌడర్‌ను పేడ లేదా మట్టిలో కలిపి పొలంలో చల్లుకోవాలి. ద్రవ రూపంలో లభించే పీఎస్‌బీని ఎకరానికి లీటర్ చొప్పున పేడ లేదా మట్టిలో కలిపి చల్లుకోవాలి. పీఎస్‌బీని రెండు విధాలుగా ఉపయోగించవచ్చు. పొలంలో చల్లడం, విత్తనాలకు పీఎస్‌బీ పౌడర్‌ను నేరుగా పట్టించడం చేయవచ్చు. దాంతో పంటకు కావాల్సిన పోషకాలు పుష్కలంగా లభించి మొక్క వేర్లు బలంగా రావడంతోపాటు చేను ఏపుగా పెరుగుతుంది. ఫలితంగా 10 నుంచి 15 శాతం వరకు అధిక దిగుబడి పొందవచ్చు. రసాయన ఎరువల వాడకం తగ్గడంతో పెట్టుబడి ఖర్చులూ ఆదా అవుతాయి.

పంటలకు భాస్వరాన్ని రైతులు డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువుల రూపంలో అందిస్తున్నారు. అందులోని ఎరువు మొత్తం మొక్కకు లభ్యం కాదు. ఎక్కువ భాగం భూమిలోనే నిల్వ ఉండిపోతుంది.

భూమిలో నిరుపయోగంగా నిల్వ ఉన్న భాస్వరాన్ని మొక్కకు అందించడానికి పీఎస్‌బీ ఎంతగానో ఉపయోగపడుతుంది. పీఎస్‌బీలో ఉండే బ్యాక్టీరియా భూమిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందిస్తుంది. దాంతో పంటలు ఏపుగా పెరుగుతాయి. ఎరువుల వాడకం తగ్గడమే కాకుండా దిగుబడి కూడా పెరుగుతుంది. రైతులు పీఎస్‌బీని వాడి పెట్టుబడిని తగ్గించుకోవాలి. దిగుబడిని పెంచుకోవాలి.

# పునరావాసంతో మనోవికాసం



కూసుమంచి:మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రాలు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయి. పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 2016లో ఖమ్మం జిల్లా కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో మాత్రమే ఈ కేంద్రాలను ప్రారంభించారు. మండల సమాఖ్యల ఆధ్వర్యంలో వీటి నిర్వహణ కొనసాగుతోంది. ఆయాకేంద్రాల్లో 85 మంది మానసిక దివ్యాంగులకు పునరావాసం పొందుతున్నారు. మనోవికాసానికి మానసిక దివ్యాంగుల కేంద్రాలు తోడ్పాటునందిస్తున్నా యి. నిర్వహణలో భాగంగా ప్రభుత్వం ప్రతి కేంద్రానికి రిసోర్స్‌పర్సన్‌ను ఏర్పాటు చేస్తోంది. మూడు కేంద్రాల పరిధిలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ, బ్రెయిలీ లిపి శిక్షణ కోసం ముగ్గురు శిక్షకులను ఏర్పాటు చేసింది. ప్రతి మండలంలో వారంలో రెండు రోజులపాటు కేంద్రాలను సందర్శించి శిక్షణ ఇస్తున్నారు. గతంలో ప్రభుత్వం దివ్యాంగులను కేంద్రాలకు చేర్చేందుకు వాహన సదుపాయం కల్పించింది. మధ్యాహ్న భోజనం, అల్పాహారం ఏర్పాటు చేసింది. కరోనా నేపథ్యంలో కేంద్రాలు మూతబడి మళ్లీ పునఃప్రారంభానికి నోచుకోలేదు. మానసిక దివ్యాంగుల తల్లిదండ్రుల వినతి మేరకుపాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కేంద్రాల నిర్వహణకు అవసరమయ్యే ఖర్చు భరించేందుకు ముందుకు వచ్చారు. మానసిక దివ్యాంగులు ఇంట్లో ఉంటే వారిబాగోగులు, సంరక్షణ చూసుకు నేందుకు కుటుంబ సభ్యులొకరు పనులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాల్సి వస్తోంది. కూలిపనులు, వ్యవసాయపనులకు వెళ్లందే కుటుంబ పోషణకు ఇబ్బందులు అవుతున్నాయంటూ తల్లిదండ్రులు వేడుకున్నారు. దీంతో ఎమ్మెల్యే కందాళ ప్రతి కేంద్రం నిర్వహణకు నెలకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చు భరిస్తున్నారు. దీంతో ఆయా కేంద్రాల నిర్వాహకులు కేంద్రాలకుదివ్యాంగులు చేరవేసేందుకు ఆటో సదుపాయం కల్పిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం, అల్పాహారం సమకూర్చుతున్నారు. మానసిక దివ్యాంగుల మనోవికాసానికి కేంద్రాలు దోహదపడుతున్నాయి.

# తగ్గాల్సిన హీరోలు పెంచేసారా?



'దసరా' సక్సెస్ తో నేచురల్ స్టార్ నాని తొలి సారి 100 కోట్ల క్లబ్ లో చేరాడు. అతని కెరీర్ లోనే ఇదో మైల్ స్టోన్ మూవీ గా చెప్పొచ్చు. సరిగ్గా ఇదే క్రేజ్ తో నాని పారితోషికం పెంచేసాడు? అన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ మ్యాటర్. అవును ఇప్పుడాయన ఒక్కో సినిమా కి 25 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుం ది. కొత్త సినిమా ఏది కమిట్ అయినా ఒక పై అడ్వాన్స్ గా 10 కోట్లు..బ్యాలెన్స్ షూటింగ్ మధ్యలో నూ..అనంతరం చెల్లించేలా కొత్త రూల్ తీసుకొచ్చినట్లు వినిపిస్తుంది.

ఇక మాస్ రాజా రవితేజ్ కూడా ఏ మాత్రం తగ్గడం లేదని తెలుస్తోంది. ఓ వైపు వరుస పరాజయాలు ఎదురైనా? రెమ్యునరేషన్ డిమాండ్ మాత్రం తగ్గలేదుట. ఆయన కూడా ఒక్కో సినిమాకి 25 నుంచి 30 కోట్లు అడుగుతున్నాడుట. టైగర్ నాగేశ్వరావు బయోపిక్ కావడంతో సినిమా పై అంచనాలు బాగున్నాయి. ముందు ప్లాప్ లున్నా ఈసినిమా సక్సెస్ అవుతుంది అన్న ధీమా తో! రాజా రూపాయి పెంచే ప్లాన్ లో ఉన్నాడు తప్ప! తగ్గే ఆలోచనలే లేనట్లు వినిపిస్తుంది. నాని-రవితేజ పారితోషికాలు సరి సమానంగా ఉ ండటం తో ఇద్దరి పేర్లు పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారాయి.

ఇక నిఖిల్...సాయితేజ్...వరుణ్ తేజ్..రామ్ పోతినేని కూడా బాగానే డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కో సినిమా కి 15 కోట్ల వరకూ ఛార్జ్ చేస్తున్నారుట. అంతకు ముందు 10 కోట్లు తీసుకునే హీరోలంతా ఇప్పుడు ఏకంగా ఐదు కోట్లు పెంచి కొత్త సినిమాల కు సంతకం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

అయితే తాజా పరిస్థితి లో హీరోలు పారితోషికం పెంచడం మంచిది కాదన్న విమర్శ వినిపిస్తుంది. ప్రస్తుతం సినిమా కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ బాగా పెరిగిపోయింది. నిర్మాణ వ్యయం తగ్గించుకోవాలని నిర్మాతలంతా భావిస్తున్నారు. దీని కి సంబంధించి ఆ మధ్య పెద్ద సమావేశం కూడా జరిగింది. ఈ నేపథ్యం లో కొందరు అగ్ర హీరోల తో కూడా మాట్లాడటం జరిగింది.

వాళ్ల లో చాలా మంది తమ పారితోషికాలు తగ్గించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో పరిస్థితి అదుపు లోకి వచ్చింది అనుకున్న సమయం లో తాజాగా టైర్ -2 క్యాటగిరీ కి చెందిన హీరోలు రెమ్యునరేషన్స్ హైక్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యం లో వాళ్లు తగ్గినా-వీళ్లు పెంచి రెండింటి ని బ్యాలెన్స్ చేస్తున్నారా? అంటూ నెట్టింట సెటైర్లు పడుతున్నాయి.



# అనసూయ ఒకే.. రౌడీ ఫ్యాన్స్ పరిస్థితి ఏంటి?

టాలీవుడ్ యాంకర్ అనసూయకు వివాదాలు కొత్త కాదు. ఏదో ఒక విషయంలో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ఇక రౌడీ ఫ్యాన్స్ కీ అనసూయకు మధ్య ఉన్న వివాదం మాత్రం ఈ నాటిది కాదు. విజయ్ దేవర కొండ 'అర్జున్ రెడ్డి' సినిమా వచ్చి ఇప్పటికి ఆరేళ్లు అవుతోంది. కానీ అప్పుడు మొదలైన వివాదం ఇప్పటికీ సమసిపో లేదు. ఆ సినిమాలో విజయ్ వాడిన ఓ పదం తనకు నచ్చలేదు అని అనసూయ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా అప్పటి నుంచి దుమారం రేగుతోంది. అర్జున్ రెడ్డి సినిమా విడుదల సమయంలో అప్పటి ప్రమోషన్స్ మాదర్ అనే బూతు పదం మీద అనసూయ భరద్వాజ్ బహిరంగంగానే విమర్శలు చేసింది. విజయ్ దేవరకొండ కూడా అనసూయ భరద్వాజ్ మీద పరోక్షంగా కామెంట్లు చేయడంతో ఈ వ్యవహారం అప్పట్లో చాలా హాట్ టాపిక్ గా మారింది. ఇక ఈ మధ్యకాలంలో లైగర్ సినిమా దారుణమైన డిజాస్టర్ ఫలితాన్ని అందుకున్న తర్వాత బాగా జరిగింది అమ్మని తిట్టిన వాళ్ళు ఎవరో బాగుపడలేదు అని అర్థం వచ్చేలా అనసూయ భరద్వాజ్ చేసిన కామెంట్లు వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి విజయ్అనసూయకి కోల్డ్ వార్ మొదలైంది. రౌడీ ఫ్యాన్స్ అయితే అనసూయను టైమ్ దొరికినప్పుడల్లా ట్రోల్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఈ వివాదానికి ఆమె ఫులిస్టాప్ పెట్టాలని అనుకుంటుందట. ఈ వివాదాల నుంచి ఆమె శాంతిని కోల్పోతోందని అందుకే ఇక్కడితో ఈ విషయాన్ని ఎండ్ చేయాలని అనుకుంటున్నట్లు ఆమె చెప్పారు.

అనసూయ ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని పంచుకుంది. విజయ్ దేవరకొండ అభిమానులతో ఈ కోల్డ్ వార్ ప్రారంభించినప్పటి నుండి తాను చాలా మానసిక ప్రశాంతతను కోల్పోయానని పేర్కొంది. విజయ్కి ఈ విషయం తెలిసిందో లేదో తనకు తెలియదన్నారు. కానీ సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీని ప్రచారం చేయడానికి స్టార్ హీరోకి సన్నిహితమైన వ్యక్తి డబ్బు చెల్లిస్తున్నాడని మాత్రం తనకు తెలిసిందన్నారు. ఇక ఈ విషయంలో తాను చాలా అలసిపోయానని ఇక నుంచి విజయ్ కి సంబంధించిన ఏ విషయాన్ని తాను పట్టించుకోదలుచుకోలేదని ఆమె చెప్పడం గమనార్హం. కాగాఅనసూయ తీసుకున్న ఈ సడెన్ డెసిషన్ ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి. ఆమె అయితే ఈ వివాదానికి దూరంగా ఉండాలని అనుకున్నారు. కానీ రౌడ్స్ ఫ్యాన్స్ అలా అనుకోవాలి కదా. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# లుక్స్ లో మహేష్ ని కొట్టేవాడే లేడుగా



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం టాలీవుడ్ టాప్ హీరో లలో ఒకడి గా ఉన్నాడు. అతను ఇప్పటి వరకు కెరియర్ లో కేవలం తెలుగు సినిమాలు మాత్రమే చేశాడు. ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం లో తెరకెక్కుతోన్న సినిమా కూడా తెలుగు లోనే తెరకెక్కుతోంది. గుంటూరు కారం టైటిల్ తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం లో మొదటిసారి పక్కా మాస్ రోల్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు కనిపిస్తున్నాడు.

ఇదిలా ఉంటే ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశ లో ఉంది. దీని తర్వాత రాజమౌళి దర్శకత్వం లో మహేష్ బాబు పాన్ వరల్డ్ మూవీ చేయబోతున్నాడు. ఈ సినిమా తో హాలీవుడ్ దృష్టి ని కూడా ఆకర్షించడానికి జక్కన్న ప్రయత్నం చేస్తున్నాడు. ఇక ఈ మూవీ లో వరల్డ్ అడ్వంచర్ ట్రావెలర్ గా నటించబోతున్నాడు. మహేష్ బాబు ఓ వైపు సినిమాలు చేస్తూనే మరో వైపు కమర్షియల్ యాడ్స్ లలో కూడా అప్పుడప్పుడు కనిపిస్తున్నాడు. ఈ యాడ్స్ కోసం ఎప్పటికప్పుడు సరికొత్త లుక్స్ లో సూపర్ స్టార్ అలరిస్తూ ఉండటం విశేషం. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై వయస్సు తో పాటు అందం కూడా పెరిగే హీరోల లో మొదటి స్థానంలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఉంటాడ ని కచ్చితంగా చెప్పొచ్చు. అతని లుక్స్ అందానికి విపరీత మైన అమ్మాయిల ఫాలోయింగ్ ఉంది. ప్రతి అమ్మాయి మహేష్ బాబు లాంటి మొగుడు కావాలని కోరుకుంటారు.ఇదిలా ఉంటే తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ట్విట్టర్ లో సరికొత్త లుక్స్ లో ఫోటోల ని పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి. సూపర్ స్టార్ అభిమానులు అయితే విపరీతం గా ఈ పిక్స్ ని ట్రెండ్ చేస్తున్నారు. స్టైలిష్ బాడీ లాంగ్వేజ్ తో కర్లింగ్ హెయిర్ స్టైల్ తో జీన్ టైపు షార్ట్ వేసుకొని ఫోటోల కి ఫోజులు ఇచ్చాడు.బ్లాక్ కళ్ళజోడు పెట్టుకొని మహేష్ ఇచ్చిన ఈ లుక్స్ లో కాలేజీ కుర్రాడిలా మెరిసిపోతూ ఉండటం విశేషం. ఈ స్థాయి లో ఇలాంటి స్టైలిష్ లుక్స్ లో ర్యాంప్ వాక్ చేసే మోడల్ తరహా లో కనిపించాలంటే అది మహేష్ బాబు కి మాత్రమే సాధ్యం అవుతుందని సూపర్ స్టార్ అభిమానులు కామెంట్స్ చేస్తూ ఉండటం విశేషం.

# పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాలో విక్రమ్ మూవీ విలన్




పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నడూ లేని విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెగ బిజీ అయిపోయాడు. వారానికో సెట్‌లో దర్శనమిస్తూ చక చక షూటింగ్‌లను కంప్లీట్ చేస్తున్నాడు. ప్రస్తుతం పవన్ చేతిలో నాలుగైదు సినిమాలున్నాయి. ఇక పవర్ స్టార్ లైనప్‌లో అందరినీ ఎగ్జైట్‌మెంట్‌కు గురి చేస్తున్న ప్రాజెక్ట్ 'ఓజీ'. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఎక్కడలేని అంచనాలు నెలకొన్నాయి. ఒక్క ప్రీలుక్ పోస్టర్‌తోనే సోషల్ మీడియా షేక్ అయిందంటే.. ఇక సినిమా ఏ రేంజ్‌లో ఉ ండబోతుందో అనే ఊహే గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. పైగా ఈ





సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తున్నాడు. అప్పుడెప్పుడో పుష్కర కాలం ముందు పవన్ 'పంజా'లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించాడు. మళ్లీ ఇనేళ్ల తర్వాత గ్యాంగ్‌స్టర్ పాత్ర చేస్తుండటంతో సినిమాపై ఎక్కడలేని హైప్ క్రియేట్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్డేట్ ను చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాలో ఖైదీ ఫేమ్ అర్జున్ దాస్ నటిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా సెట్‌లోఅర్జున్ దాస్ జాయిన్ అయినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇకఖైదీ, మాస్టర్,విక్రమ్ సినిమాలతోతెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అర్జున్ దాస్. ఇటీవలే బుట్టబొమ్మ సినిమాతో నేరుగా తెలుగు ప్రేక్షకులను పలకరించాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ సినిమాకు ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. ఆర్ఆర్ఆర్ వంటి ఇండస్ట్రీ హిట్‌ను నిర్మించిన దానయ్య ఈ సినిమా కు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమా కోసం పవన్ 60రోజుల కాల్షీట్లు ఇచ్చాడని తెలుస్తుంది. ఇక ఈ ఏడాది చివరి కల్లా టాకీ పార్ట్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలిని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## అవకాశం ఇస్తానని వాడుకుని వదిలేస్తాడు.. నిర్మాతపై నటి సంచలన ఆరోపణలు



ప్రముఖ ఒడియా సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత సంజయ్ నాయక్‌పై హీరోయిన్ ప్రకృతి మిశ్రా సంచలన ఆరోపణలు చేసింది. సినిమాల్లో అవకాశాలు ఇస్తానంటూ ఎంతోమంది అమ్మాయిలను లోబరుచుకున్న సంజయ్.. అవసరం తీరగానే ముఖం చాటేశాడని చెప్పింది. 'ఇక్కడ 99శాతం మంది మంచి వాళ్లే ఉన్నారు. కొంతమంది ప్రముఖులు మాత్రమే కొత్తగా వచ్చే హీరోయిన్లను వాడుకుంటారు. అవకాశాలు రావాలంటే కాంప్రమైజ్ కావలంటూ బలవంతం చేస్తారు. నాకు అలాంటి అనుభవం ఎదురైంది. కానీ, నేను దానికి ఒప్పుకోకుండా ఎదురు తిరిగాను' అని వెల్లడించింది. కాగా ప్రకృతి మిశ్రాకు సపోర్టుగా నిలిచిన హీరోయిన్ పుపుల్ భుయాన్, జాస్మిన్ రథ్ ఒడియా పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందన్నారు. ఇక దీనిపై స్పందించిన సంజయ్ నాయక్ ఇదంతా నిజం కాదని, తన ఇమేజ్ డ్యామేజ్ చేయడానికే కుట్రతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాపోయాడు.



బ్లాక్ డ్రెస్‌లో చమ్మాయిస్తున్న అదితి రావు హైదరీ..

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com